నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 22-10-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:70 పేజీలు:6 వెల: రూ.1/-

నేటి కందం- నేటికి అందం

తగు సాధన చేసినచో
తెగవేయగవచ్చు నత్తి తీవ్రత ననుచున్?.
నగుబాటులు చేయక-చిరు
నగవులతో జరుపవలెను నత్తి దినంబున్ !!

(అక్టోబరు 22 ప్రపంచ నత్తి దినం)

-రాధశ్రీ
సెల్:9494481210

చురక

సమస్యల ప్రక్కదారి
సహజమైతే సర్కారుకు
అసంతృప్తి జనం రగిలి
అవును రెడీ పోరుకు
అందివచ్చు విపక్షాల
ఆందోళనకవకాశం
సరిదిద్దుకు పరిపాలన
సాగిస్తేనే ప్రకాశం

-వేల్పుల నారాయణ
9440433475

మెరుగైన విద్యుత్ సేవలకు ప్రత్యేక వాహనాలు -ఉప మఖ్యమంత్రి భట్టి

హైదరాబాద్, అక్టోబర్ 21: హైదరాబాద్ మహా నగరంలో విద్యుత్ అత్యవసర సేవల పునరుద్ధరణ కోసం సెంట్రల్ బ్రేక్ డౌన్ పటిష్టం చేశామని, ఇందు కోసం విద్యుత్ అంబులెన్స్‌లను ప్రారంభించినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఈ వాహనాలను ఆయన ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని రీతిలో ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందిచేందుకు అంబులెన్స్ తరహాలో ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

అంబులెన్స్ తరహా సేవలు

హైదరాబాద్ మహా నగరంలో విద్యుత్ సరఫరా లో ఎక్కడైనా అంతరాయం ఏర్పడితే వెను వెంటనే పునరుద్ధరించేందుకు అంబులెన్స్ తరహాలో సెంట్రల్ బ్రేక్ డౌన్ వాహనాలను అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు డిప్యూటీ సీఎం చెప్పారు. ఇవి 24 గంటల పాటు అందుబాటులో ఉంటాయని చెప్పారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే విని యోగదారులు 1912 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేస్తే వెంటనే అత్యవసర సేవల సిబ్బంది అందుబాటులోకి వస్తారని తెలిపారు.

డివిజన్ ఒక విద్యుత్ అంబులెన్స్

హైదరాబాద్ మహానగరంలో 57 సబ్ డివిజన్ లు ఉన్నాయని, ప్రతి డివిజన్ కు ఒక వాహనాన్ని కేటాయిస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. రోజురోజుకు పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, వినియోగదారుల సంఖ్యకు అనుగుణంగా సేవలను విస్తరిస్తున్నామని చెప్పారు. ఎక్కడైనా అంతరాయం ఏర్పడితే తక్షణమే సిబ్బంది అవసరమైన యంత్ర పరికరాలతో పూర్తిస్థాయిలో స్వల్ప వ్యవధిలోనే పునరుద్ధరణ చేపడతారని భరోసా ఇచ్చారు. ప్రతి వాహనంలో ఒక అసిస్టెంట్ ఇంజనీర్, ముగ్గురు లైన్స్ సిబ్బంది అవసరమైన మెటీరియల్తో సిద్ధంగా ఉంటారని తెలిపారు. ప్రతి వాహనము లో ధర్మో విజన్ కెమెరాలు, పవర్ రంపము మిషన్, నిచ్చెనలు, ఇన్సులేటర్లు, కండక్టర్లు, కేబుల్స్ అవసరమైన అన్ని భద్రతా పరికరాలు ఉంటాయన్నారు. ఈ వాహనంలో ఎర్త్ రాడ్లు, హెల్మెట్ వంటి అన్ని భద్రతా పరికరాలు ఉంటాయని చెప్పారు. వాహనాలు ట్రాన్స్ఫార్మర్లను లాగ కలిగే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని, ఫలితంగా సిబ్బంది వాటిని తక్కువ సమయంలో తరలించడానికి మరియు మార్చడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు.

టీజీఎఐఎంఎస్ యాప్

టీజీఎఐఎంఎస్ యాప్ అత్యవసర ప్రదేశాన్ని గుర్తించడంలో సహాయపడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. సిబ్బంది అవసరమైన ప్రదేశానికి వేగంగా చేరుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. వినియోగదారులకు వేగంగా, మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని, ఈ వాహనాలు దిగ్విజయంగా సేవలు అందించాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను అన్నారు. కార్యక్రమం లో ఇంధనశాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సీఎండీలు ముషారఫ్ అలీ , వరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేశ ప్రజలు గుండెలపై చేయి వేసుకొని నిద్ర పోతున్నారంటే దానికి కారణం పోలీసులు

-ఎస్ఐబీ, గ్రేహౌండ్స్ లాంటి సంస్థలను ఏర్పాటు చేసి దేశానికే ఆదర్శంగా నిలబడిన తెలంగాణా
-పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి
-హాజరైన రాష్ట్ర డీజీపీ జితేందర్ పోలీస్ ఉన్నతాధికారులు
-పోలీస్ అమర వీరుల కుటుంబాలు

హైదరాబాద్ అక్టోబర్ 21 (ఎక్స్ప్రెస్ న్యూస్ ఏజెన్సీ); దేశంలోని 140 కోట్ల ప్రజలు గుండెలపై చేయి వేసుకొని నిద్ర పోతున్నారంటే దానికి కారణం పోలీసులని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గోషామహల్ లో అమరవీరుల స్థూపానికి సీఎం రేవంత్ రెడ్డి నివాళ్లర్పించారు..అనంతరం ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో అమరులైన పోలీసులందరికి తెలంగాణ తరపున సీఎం రేవంత్ రెడ్డి.నివాళి అర్పించినట్లు తెలిపారు.. ఏ రాష్ట్రమైనా అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలంటే శాంతి భద్రతలు అత్యంత కీలకమన్నారు.శాంతిభద్రతలు లేని ప్రాంతంలో పెట్టుబడులు రావు.. తెలంగాణలో పోలీసులు అవసరమైతే తమ ప్రాణాలైనా వదులుతున్నారు కాని శాంతి భద్రతల్లో మాత్రం వైఫల్యం చెందకుండా కాపాడుతున్నారు.. వారికి అభినందనలు అమరులైన పోలీసుల కుటుంబాలను ప్రభుత్వాలు ఆదుకుంటాయనే విశ్వాసాన్ని ఈ కార్యక్రమం ద్వారా కల్గిస్తున్నామన్నారు. అమరులైన పోలీసులకు నివాళులర్పించడం ద్వారా స్ఫూర్తిని నింపుతున్నాం.. కె.ఎస్.వ్యాస్, పరదేశి నాయుడు, ఉమేష్ చంద్ర, కృష్ణ ప్రసాద్ లాంటి వందలాది మంది పోలీస అధికారులు అమరులై శాంతి భద్రతలను కాపాడటంలో స్ఫూర్తిగా నిలిచారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడటంలో అమరులైన పోలీసులకు రాష్ట్రం ఘనమైన నివాళులు అర్పిస్తోంది..నేరగాళ్లు ఇప్పుడు సరికొత్త పద్ధతుల్లో వస్తున్నారు.. ఎస్ఐబీ, గ్రేహౌండ్స్ లాంటి సంస్థలను ఏర్పాటు చేసి మన రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలబడింది.. దేశంలోని పోలీస్ వ్యవస్థ కు తెలంగాణ పోలీస్ ఆదర్శంగా నిలబడింది.. సమాజంలో వచ్చే మార్పులను పోలీసులు నిశితంగా గమనించాలి..సైబర్ క్రైమ్స్ లో చదువుకున్న వారే ఎక్కువగా మోసం చేస్తున్నారు.. క్షణికమైన వాటి కోసం సైబర్ క్రైమ్స్ వలలో పడుతున్నారు.. సైబర్ క్రైమ్స్ కట్టడిలో తెలంగాణ పోలీసుల కృషిని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అభినందించారు.

పంజాబ్ లో యువత డ్రగ్స్ కు బానిస అయ్యారు.. ఆ రాష్ట్రం విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటోంది.. తెలంగాణలో గత పదేళ్లలో గంజాయి, హెరాయిన్, కొకైన్ లాంటి డ్రగ్స్ వినియోగం బాగా పెరిగింది.. పక్క రాష్ట్రాల నుంచి గంజాయిని రాష్ట్రం లోకి తీసుకువస్తున్నారు.. తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో ను ఏర్పాటు చేసి డ్రగ్స్ ను నియంత్రించడానికి ప్రయత్నిస్తున్నాం.. నార్కోటిక్ బ్యూరోకు కావాల్సిన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుంది.. డ్రగ్స్ నియంత్రణకు పోలీసు శాఖ తీవ్ర కృషి చేస్తోంది.. హైదరాబాద్ లో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది.. ట్రాఫిక్ నియంత్రణలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ను ఉపయోగించాలి.. భావోద్వేగం, ఉన్మాదంతో కొందరు మందిరంపై దాడి చేయడం ద్వారా అలజడులు సృష్టిస్తున్నారన్నారు.

తెలంగాణ ప్రజలు తెలివైన వారు..ఇలాంటి వాటి పైన అప్రమత్తంగా ఉండాలి. ముత్యాలమ్మ గుడి లో సంఘటన ఆందోళనకరం.. వెంటనే నేరానికి పాల్పడిన వారిని అరెస్ట్ చేయడం ద్వారా ఎవరినీ ఉపేక్షించమనే సంకేతాలను పోలీసులు ఇచ్చారు.. నేరాలకు పాల్పడే వారిని తావే శిక్షించాలని కొందరు ప్రయత్నిస్తున్నారు.. నేరాలకు పాల్పడే వారిని శిక్షించడానికి పోలీసులు సిద్ధంగా ఉన్నారు.. మొహర్రం, బక్రీద్, క్రిస్మస్, వినాయకచవితి, హనుమాన్ జయంతి వంటి ఉత్సవాల సమయంలో మౌలిక సదుపాయాలు లేకపోయినా పోలీసులు బాధ్యతలు నిర్వహిస్తున్నారన్నారు.జీతం కోసమే పోలీసులు ఉద్యోగాలు చేయడం లేదు.. శాంతిభద్రతలు తమ బాధ్యతగా భావించి పని చేస్తున్నారు..ఇటీవల జరిగిన పోలీస్ నియామకంలో ఉన్నత విద్య అభ్యసించిన వారు కానిస్టేబుల్, ఎస్.ఐలుగా చేరారు .. గొప్ప లక్ష్యం కోసం యువత పోలీస్ జాబ్స్ లో చేరుతున్నారు. శాంతిభద్రతలు కాపాడటంలో పోలీసుల కృషిని ప్రజలు గుర్తించాలి.. క్రిమినల్స్ తో ఫ్రెండ్లీ పోలీస్ ఉండొద్దు.. కఠినంగా ఉండాలి.. బాదితులతోడ్లీగా దాలి..పోలీసులు ఆత్మగౌరవంతో తలెత్తుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ని 50 ఎకరాలలో ప్రారంభించబోతున్నాం.విద్యతో పాటు స్పోర్ట్స్, గేమ్స్ ను ఇందులో ప్రవేశపెడతాం.. పోలీసు పిల్లల భవిష్యత్తు కు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది.. ఒక్క శాతం కూడా తప్పు జరగకుండా పోలీసులు సమన్వయంతో వ్యవహరించాలి.. పోలీసులు సహనం కోల్పోకుండా ఓపికతో పనిచేయాలి..విధి నిర్వాహణలో అమరులైన వారి కుటుంబాలకు పరిహారాన్ని పెంచుతున్నాం.సీనియర్ ఐపిఎస్ అధికారి రాజీవ్ రతన్ చనిపోతే ఆయన కుమారుడికి నిబంధనలు సడలించి గ్రేడ్ టు మున్సిపల్ కమిషనర్ గా అవకాశం ఇచ్చాం..పోలీసులపైన నాకు ప్రత్యేక అభిమానం ఉంది.. ఆత్మగౌరవమదాం..పోలీసులు గొప్పగా మాట్లాడుకునేలా పనిచేయాలి.. ఛీత్కరించుకునేలా మన పనులు ఉండొద్దు.ఉన్నతాధికారులు పోలీస్ సిబ్బందికి మౌలిక సదుపాయాలు కల్పించాలి... పోలీసుల గౌరవాన్ని పెంచేలా చర్యలు ఉండాలి. .ఇతరులకు ఖాకీలు ఆదర్శంగా ఉండాలి..

ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్..

నలుగురు మావోయిస్టులు మృతి

హైదరాబాద్, అక్టోబర్ 21: ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో నక్సలైట్లు, బద్రతాధలాల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇప్పటివరకు నలుగురు నక్సలైట్లు హతమైనట్లు ప్రాథమిక సమాచారం. కాగా, ఎదురు కాల్పుల్లో ఒక జవాన్ గాయపడగా, చికిత్స నిమిత్తం హెలికాప్టర్‌లో నాగ్‌పూర్‌కు తరలించారు.

భామ్రాగఢ్ తాలూకాలోని కోప్రి చివరి అటవీ ప్రాంతంలోని చెకుముకి రాయి గుట్టల్లో బద్రతాధలాలకు నక్సల్స్ ఎదుర్కోవడంతో, ఇరు వైపుల నుండి కాల్పులు ఆరంభమయ్యాయి. పెద్ద సంఖ్యలో నక్సలైట్లు ఉన్నారని రహస్య సమాచారం అందటంతో 60 మందికి పైగా భద్రతా సిబ్బంది బృందాలుగా వెళ్లి నక్సల్స్ ఉన్న ప్రాంతాన్ని చుట్టుముట్టారు. ప్రస్తుతం ఇక్కడ కాల్పులు జరుగుతున్నాయని, మరింత సమాచారం అందాల్సి ఉంది.

భారత రాజ్యాంగ నిర్మాణంలో సెక్యులరిజం కూడా భాగమే: సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, అక్టోబర్ 21:భారత రాజ్యాంగం మౌళిక రూపకల్పనలో.. లౌకికవాదం అనే భావన కూడా ఉన్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది. లౌకికవాదం, సామ్యవాదం పదాలను రాజ్యాంగ పీఠికలో చేర్చడాన్ని సవాల్ చేస్తూ రాజ్యసభ ఎంపీ సుబ్రమణియం స్వామి అత్యున్నత న్యాయ స్థానాన్ని ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో జస్టిస్ సంజీవ్ ఖన్నా, సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం ఇవాళ ఆ కేసును విచారించింది. భారత రాజ్యాంగంలో సెక్యులరిజం అనేది భాగమైందే అని సుప్రీంకోర్టు తెలిపింది.

రాజ్యాంగ పీఠికలో ఉన్న సోషలిస్టు, సెక్యులర్ పదాలను పాశ్చాత్య దేశాల కోణంలో చూడాల్సిన అవసరం లేదని ధర్మాసనం పేర్కొన్నది. 42వ సవరణ ద్వారా ఆ రెండు పదాలను రాజ్యాంగంలో చేర్చారు. అయితే భారతీయ కోణంలో ఆ పదాలకు అర్థాలు భిన్నంగా ఉన్నట్లు ధర్మాసనం తెలిపింది.

సామ్యవాదం అంటే అందరికీ అవకాశం ఇవ్వడమే అని, సమానత్వం అన్న భావన ఉంటుందని, దీన్ని పాశ్చాత్య కాన్సెప్ట్‌గా భావించవద్దు అని, భిన్నమైన అర్థాలు ఉంటాయని, అలాగే సెక్యులరిజం అన్న పదం కూడా భిన్నమైందని కోర్టు పేర్కొన్నది. ఈ కేసును మళ్లీ నవంబర్‌లో విచారించనున్నట్లు సుప్రీం ధర్మాసనం తెలిపింది.

తెలంగాణలో తొలిరోజు ముగిసిన గ్రూప్-1 పరీక్ష

హైదరాబాద్, అక్టోబర్ 21:తెలంగాణలో తొలిరోజు గ్రూప్-1 పరీక్ష ముగిసింది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 29 రద్దు చేయాలని కోరుతూ గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. పరీక్షను వాయిదా వేసేందుకు నిరాకరించింది. షెడ్యూల్ ప్రకారం ఇవాళ మధ్యాహ్నం 2 గంటలకు మెయిన్స్ పరీక్షలు మొదలయ్యాయి. ఈ నెల 27 వరకు ఈ పరీక్షలు కొనసాగనున్నాయి. పలు చోట్ల పరీక్షకు ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులను పోలీసులు కేంద్రాల్లోకి అనుమతించలేదు. పలుచోట్ల అభ్యర్థులు ఆలస్యంగా రావడంతో వారిని సిబ్బంది పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించలేదు. ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా గేట్లు తాళం వేయడంతో అక్కడే ఉన్న సిబ్బందిని అభ్యర్థులు చాలాసేపు వేడుకున్నారు. గేటు పట్టుకుని రోదిస్తూ దయచేసి పంపించాలని వేడుకున్నారు. కానీ నిబంధనల ప్రకారం అనుమతించేది లేదని సిబ్బంది చెప్పారు. దీంతో చాలామంది వెనుతిరిగారు. సికింద్రాబాద్‌లోని పరీక్షా కేంద్రానికి ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చిన మాథ్యూస్ అనే అభ్యర్థిని పోలీసులు అనుమతించలేదు. దీంతో గోడ దూకి పరీక్ష కేంద్రం వైపు పరుగులుపెట్టాడు. ఇది గమనించిన పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకుని బేగంపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దుండిగల్‌లో ఓ అభ్యర్థిని పొరపాటున తన పరీక్షా కేంద్రానికి కాకుండా వేరే పరీక్షా కేంద్రానికి వెళ్లింది. అక్కడే విధులు నిర్వహిస్తున్న ఓ పోలీసు సిబ్బంది విషయం తెలుసుకుని ఆమెకు సాయం చేశాడు. వెంటనే ఆమెను తన బైక్‌పై ఎక్కించుకుని సకాలంలో సరైన పరీక్షా కేంద్రం వద్ద దింపాడు. ఇలాగే కీసరలో ఓ అభ్యర్థి పరీక్ష కేంద్రానికి రావడం ఆలస్యం కావడంతో.. ఇది గమనించిన ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య అతన్ని పెట్రోలింగ్ వాహనంలో గీతాంజలి ఇంజనీరింగ్ కాలేజీ పరీక్షా కేంద్రానికి తీసుకొచ్చాడు. దీంతో ఆ అభ్యర్థి సజావుగా పరీక్ష రాయగలిగాడు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షకు సంబంధించిన పిటిషన్లు సుప్రీంకోర్టులో ఇవాళ విచారణకు ఉండటంతో పరీక్ష వాయిదా పడుతుందేమోనని అనుకున్నారు. దీంతో పరీక్ష కొనసాగుతుందా.. లేదా.. అని ఇవాళ మధ్యాహ్నం వరకు ఉత్కంఠ కొనసాగింది. కానీ గ్రూప్-1 మెయిన్స్‌ను వాయిదా వేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసేందుకు కూడా త్రిసభ్య ధర్మాసనం నిరాకరించింది. మెయిన్స్ పరీక్షల నిర్వహణలో హైకోర్టు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని కోర్టు తెలిపింది. నవంబర్ 20లోగా విచారణ పూర్తి చేయాలని హైకోర్టును సుప్రీంకోర్టు ఆదేశించింది. ఇప్పటికే అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్న నేపథ్యంలో.. ఈ దశలో పరీక్షల వాయిదాపై జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు పేర్కొంది. దీంతో షెడ్యూల్ ప్రకారం గ్రూప్-1 పరీక్షలు మొదలయ్యాయి. పరీక్ష వాయిదా వేయాలని ఆందోళనలు జరుగుతున్న నేపథ్యంలో ఎగ్జామ్ సెంటర్ల వద్ద పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు.

వాయనాడ్ ఉప ఎన్నిక కోసం.. 23న ప్రియాంక గాంధీ నామినేషన్

న్యూఢిల్లీ, అక్టోబర్ 21: కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా తొలిసారి ఎన్నికల్లో పోటీ సిద్ధమయ్యారు. సోదరుడు రాహుల్ గాంధీ రాజీనామా చేసిన కేరళలోని వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికకు ఈ నెల 23న నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో ప్రియాంక గాంధీ సోమవారం సమావేశమయ్యారు. ఆయన ఆశీస్సులు తీసుకున్నారు.

కాగా, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, ఆ పార్టీ అధినేత్రి, తల్లి సోనియా గాంధీ, సోదరుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ముఖ్యమంత్రులు, పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకులు కూడా ప్రియాంక గాంధీ నామినేషన్ కార్యక్రమానికి హాజరవుతారని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు జిల్లా కలెక్టర్ ఎదుట యూడీఎఫ్ అభ్యర్థిగా ఆమె నామినేషన్ దాఖలు చేస్తారని పేర్కొన్నారు. దీనికి ముందు ఉదయం 11 గంటలకు కల్పేట కొత్త బస్టాండ్ నుంచి కలెక్టరేట్ వరకు రాహుల్ గాంధీతో కలిసి ప్రియాంక గాంధీ రోడ్‌షో నిర్వహిస్తారని వెల్లడించారు.

మరోవైపు 52 ఏళ్ల ప్రియాంక గాంధీ ఐదేళ్ల కిందట కాంగ్రెస్ క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించారు. అయితే వాయనాడ్ నుంచి తొలిసారి ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. జమ్ముకశ్మీర్, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన కాంగ్రెస్ పార్టీ, ప్రియాంక గాంధీ విజయంతో దాని నుంచి బయటపడాలని, వయనాడ్ స్థానాన్ని నిలుపుకోవాలని భావిస్తున్నది.

పిల్లలతో వెళ్తున్న స్కూల్ బస్సు బోల్తా.. విద్యార్థులకు గాయాలు

జైపూర్, అక్టోబర్ 21: పిల్లలతో వెళ్తున్న స్కూల్ బస్సు ప్రమాదానికి గురైంది. అదుపుతప్పి రోడ్డు పక్కన బోల్తా పడింది. ఈ సంఘటనలో ఆ బస్సులోని స్కూల్ విద్యార్థులు గాయపడ్డారు.

ఇద్దరు పిల్లల పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తున్నది. రాజస్థాన్‌లోని కోటాలో ఈ సంఘటన జరిగింది. సోమవారం మధ్యాహ్నం పిల్లలను ఇంటికి తరలిస్తున్న ప్రైవేట్ స్కూల్ బస్సుపై డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడు. దీంతో రోడ్డు దిగువకు దూసుకెళ్లి బోల్తా పడింది.

గమనించిన స్థానికులు వెంటనే ఆ స్కూల్ బస్సు వద్దకు చేరుకున్నారు. అద్దాలు పగులగొట్టి అందులోని పిల్లలను బయటకు తెచ్చారు.

కాగా, స్కూల్ బస్సులో ప్రయాణించిన సుమారు 50 మంది విద్యార్థులు ఈ ప్రమాదంలో గాయపడ్డారు.

ఒకరు మరణించగా ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన పిల్లలను హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. స్కూల్ బస్సు ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆహ్వానం

శ్రీ మానస ఆర్ట్ థియేటర్స్,
శ్రీ త్యాగరాయ గానసభ
సంయుక్త ఆధ్వర్యంలో
ప్రముఖ కవి, ధార్మిక వేత్త
కీ.శే. ఉమ్మడిసింగు కృష్ణారావు గారి
95వ జయంతి సందర్భంగా
బహుభాషా కవి సమ్మేళనం
మరియు
వివిధ రంగాల ప్రముఖులకు ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం

ప్రతిభా పురస్కార గ్రహీతలు :
శ్రీమతి కె. వరలక్ష్మి గారు,
ప్రముఖ సంగీత గురువులు, డైరెక్టర్, రమ్య రాగతరంగిణి
శ్రీ పీసపాటి నాగేశ్వర శర్మ గారు,
ఆధ్యాత్మిక వేత్త, రచయిత

తేది : 23-10-2024 బుధవారం ఉ॥ 10-30 గం॥లకు
వేదిక : శ్రీ గండవరపు హనుమంతరావు కళావేదిక, శ్రీ త్యాగరాయ గానసభ, హైదరాబాద్

ముఖ్య అతిథి : శ్రీ వంగల బాలరాజు గౌడ్ గారు, 'ఆదర్శ కిరణం' పత్రిక సంపాదకులు, సమాజ సేవకులు
సభాధ్యక్షులు : డా॥ రాధా కుసుమ గారు, కవియిత్రి అధ్యక్షులు, కుసుమ ధర్మస్త కళాపీఠం
విశిష్ట అతిథి : శ్రీ కళా వి.యస్. జనార్ధనమూర్తి గారు, అధ్యక్షులు, శ్రీ త్యాగరాయ గాన సభ, చిక్కడపల్లి

కవి సమ్మేళనంలో పాల్గొంటున్న కవులు :
1. శీనన్న ఎమ్, 2.శోభా దేశ్‌పాండే, 3.విజయ్ కుమార్, 4.సుజాత కోకిల, 5. ఝాన్సి ముదుంబై, 6. కె.ప్రవీణ్, 7.ఆర్.ప్రవీణ్, 8. రవీంద్రబాబు అరవా, 9.జె.వి.కుమార్ చేపూరి, 10.అవునలి ఆంజనేయులు, 11.మానసాదేవి, 12.లక్ష్మి ప్రసన్న, 13.ఎమ్ రాజేంద్ర ప్రసాద్, 14.బి.వి. రమణ, 15.ఇ. నవనీతరావు

కళా శారద, కార్యదర్శి, త్యాగరాయ గానసభ | బండారుపల్లి రామచందర్‌రావు, అధ్యక్షులు, మానస | డా॥ లలితవాణి, ఉపాధ్యక్షులు, మానస | కోకా భవాని, కన్వీనర్ | రఘుశ్రీ, కార్యదర్శి, మానస

పుస్తకావిష్కరణ మహోత్సవ ఆహ్వానం

షేక్. నసీమాబేగం ఆలోచనా తరువు నుంచి విరబూసిన
చిరునవ్వై చిగురించు (కవితా సంపుటి)

ముఖ్య అతిథి : పద్మశ్రీ డా. వనపులేటి హనుమంతరావు, డెవలప్ మెంటల్ పీడియాట్రీషన్, లిహాల్ పీడియాట్రీషన్, అండ్ లిహాల్ సైకాలజిస్ట్ & స్వీకార్ వ్యవస్థాపక అధ్యక్షులు
మాన్య అతిథి : డా. నందిని సిధారెడ్డి, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షులు, మంజీరా రచయితల సంఘ వ్యవస్థాపకులు
పుస్తక ఆవిష్కర్త : డా. పి. నిర్మల రావ్, ప్రముఖ టిస్సు పిల్లలవైద్య నిపుణులు
సభాధ్యక్షులు : డా. వెనిగళ్ల రాంలాలు, సినిగేయ రచయిత, విద్యావేత్త
విశిష్ట అతిథి : శ్రీ షషీ, చలనచిత్ర నటులు
గౌరవ అతిథి : శ్రీ కార్తిక్ నిష్కగడ్డ, కవి, రచయిత, తపస్వి మనోహరం అభినేత
ఆత్మీయ అతిథులు : డా. తిరునగరి శ్రీనివాస్, సీనియర్ పాత్రికేయులు, రచయిత
శ్రీ లైసా దేవదాసు, నేటినిజం పత్రిక సంపాదకులు
శ్రీమతి జి. కృష్ణవేణి, అడిషనల్ సెక్రటరీ (లిబ్రరీ), సెక్రటేరియట్ తెలంగాణ ప్రభుత్వం. అస్థిత్వం సంస్థ గౌరవ సలహాదారు
పుస్తక సమీక్ష : శ్రీమతి రోహిణి వంజారి, కవియిత్రి, రచయిత్రి, విమల సాహితీ సంపాదకురాలు
సభాసమన్వయం : డా. కృష్ణ, సైకాలజిస్ట్, వ్యక్తిత్వ వికాస నిపుణులు & స్వీకార్ ప్రత్యేక విద్య విభాగపు మిస్సిపల్

తేది : 24-10-2024 (గురువారం)
సమయం : ఉదయం గం॥ 10:30నిలు నుండి మధ్యాహ్నం గం॥ 12:30నిలు వరకు
వేదిక : స్వీకార్ మల్టి స్పెషాలిటీ సెంటర్, సికింద్రాబాద్.

పునరుత్పాదక ఇంధనాలే మానవాళికి వరాలు...!

(22 అక్టోబర్ "వరల్డ్ ఎనర్జీ డే" సందర్భంగా)

విద్యుత్తు వెలుగుల్లేని గృహం సూర్యుడు లేని భూగ్రహంతో సమానం. డిజిటల్ యుగంలో మనుషుల్ని నడిపే ఏకైక సాధనం శక్తి మాత్రమే. స్మార్ట్ ఫోన్ పలకాలన్నా, కరెంట్ బల్బు వెలుగులు చిమ్మాలన్నా, టివీ బొమ్మ ఆడాలన్నా, విశ్వాన్ని కుగ్రామం చేయాలన్నా, ప్రయాణం చేయాలన్నా, బాయి మోటారు సాగు తాగు నీరు తోడాలన్నా, ప్రగతి పరుగులు పెట్టాలన్నా, కిచెన్ ఉపకరణాలు నడవాలన్నా, పరిశ్రమలు ఉత్పత్తి చేయాలన్నా, ప్రపంచ మానవాళి ఊపిరి పీల్చాలన్నా, సంటోడికి ముద్ద దిగాలన్నా, చివరికి శవ దహనం చేయాలన్నా కావలసింది ఒకే ఏదో ఒక శక్తి రూపం, సర్వ కార్య సాధకం. అది ప్రత్యామ్నాయమే లేని ప్రగతిరథం. పవర్ లేని జీవితం చీకటిమయం. గృహ, పారిశ్రామిక, రవాణ, కార్యాలయ రంగాల్లో శక్తి వినియోగం అనివార్యమైంది. నాటి రాతియుగం నుంచి నేటి నానో డిజిటల్ యుగం వరకు నరులను నడిపించేది శక్తి, పవర్ లేదా విద్యుత్ ఒక్కటి మాత్రమే. ప్రపంచవ్యాప్తంగా నేటికీ 850 మిలియన్ల ప్రజలకు విద్యుత్తు సదుపాయం లేదని, 3.5 బిలియన్ల ప్రజలకు క్లీన్ కుకింగ్ ఎనర్జీ అందుబాటులో లేదని తెలుస్తున్నది.

సగటు శక్తి వినియోగమే అభివృద్ధికి సూచిక:

ఆధునిక మానవుని దినచర్యలో అనుక్షణం శక్తి వినియోగం తప్పనిసరి. తలసరి శక్తి వినియోగం ఆధారంగా దేశ ఆర్థికాభివృద్ధిని నిర్ణయించే ఆధునిక స్థితికి ప్రపంచం చేరిన రోజులివి. దేశంలోని జనాభా సగటున వాడే శక్తి పరిమాణాన్ని బట్టి దేశ సంపన్నత లేదా ప్రగతి రేటు వివరించబడుతున్నది. శక్తి ఉత్పత్తి, వాడకం, సేవల విస్తరణతో దేశ భవిష్యత్తు నిర్వచించబడుతుంది. భూమాతకు ప్రసాధించిన అతి గొప్ప సహజ శక్తి వనరు సూర్యుడే. శక్తి వనరుల్లో తరిగే సాంప్రదాయ (పునరుత్పాదకం కాలేని) నాన్‌రెన్యువబుల్ శిలాజ ఇంధనాలు (బొగ్గు, వంట చెరుకు, పెట్రోలియం, సహజ వాయువు లాంటివి), తరగని సాంప్రదాయేతర పునరుత్పాదక ఇంధనాలు (సౌరశక్తి, పవనశక్తి, అలలశక్తి, భూఉష్ణం, బయోమాస్ లాంటివి) ఉంటాయి. పారిశ్రామిక, వ్యాపార, వాణిజ్య, రవాణ, వ్యవసాయం, గృహావసరాలు వంటి రంగాల్లో శక్తి వినియోగమే వాటికి ప్రాణ సమానం. విద్యుచ్ఛక్తితోనే గ్రామీణ వ్యవసాయాధార ప్రగతి సహితం సుసాధ్యపడుతుంది.

ప్రపంచ శక్తి దినం-2024:

తరిగే సాంప్రదాయ శిలాజ ఇంధన వినియోగం జరుగుతున్నప్పటికీ, వీటితో పర్యావరణానికి, జీవ మనుగడకు హాని కలుగుట అనివార్యమని గమనించాలి. శిలాజ ఇంధనాల వాడకంతో అడవుల నరికివేత, ఇంధన నిల్వలు తరుగుతూ కోరత ఏర్పడడం, పర్యావరణ కాలుష్యం, అనారోగ్యం, జీవవైవిధ్యానికి విఘాతం లాంటి దుష్ఫలితాలు ఏర్పడుతాయి. శిలాజ ఇంధన వినియోగాలను తగ్గిస్తూ, భవిష్యత్తులో ఆశాజనకమైన పర్యావరణహిత సాంప్రదాయేతర పునరుత్పత్తి చేయదగిన శక్తి వనరుల వాడకాన్ని ఆశ్రయించాల్సిన సమయం ఆసన్నమైంది. శక్తి వనరుల వాడకం, శక్తి ఉత్పత్తి, ఇంధన వనరులను ఆదా చేస్తూ వినియోగించడం, శక్తి ప్రాధాన్యతలను వివరించడం లాంటి అనేక అంశాలను సాధారణ ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి యేటా 22 అక్టోబర్ రోజున "ప్రపంచ శక్తి దినం (వరల్డ్ ఎనర్జీ డే)" పాటిస్తారు.

విద్యుత్ వెలుగుల భారతం:

ఇండియాలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చరిత్ర డార్జిలింగ్‌లో 1897లో పారంభమైంది. 1902లో ప్రథమ హైడ్రోపవర్ స్టేషన్ శివనముద్రం, కర్నాటకలో వెలిసింది. స్వాతంత్ర్యానంతరం శక్తి మంత్రిత్వశాఖ ద్వారా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల స్థాపన, రవాణ, పంపిణి చేయడం పెద్ద ఎత్తున ప్రారంభమైంది. యన్‌టిపిసి,, యన్‌హెచ్‌పిసి, యన్‌ఈఈపిసిఓ, పిజిసిఐయల్, యన్‌పిజి లాంటి కేంద్ర ప్రభుత్వ విద్యుత్ సంస్థలు క్రియాశీలంగా విద్యుత్ ఉత్పత్తి, రవాణ మరియు పంపిణీల పని చేస్తున్నాయి. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సహాయం చేస్తూ, పవర్ ప్రొడక్షన్‌కు సహకరిస్తోంది.

విద్యుత్తును ఆదా చేద్దాం:

విద్యుత్తును ఆదా చేయడం ఉత్పత్తి చేయడంతో సమానమని ప్రతి ఒక్కరు భావించాలి. అనవసర విద్యుత్ వాడకాన్ని విచక్షణతో తగ్గించాలి. గృహాల్లో వ్యర్థంగా నడుస్తున్న ఫ్యాన్లు, లైట్లు, ఏసి, నీటి కుళాయిలను ఆపేయాలి. వాహనాలను కాలక్షేప పనులకు వినియోగించరాదు. ప్రజారవాణాను అధికంగా వాడుకోవాలి. తక్కువ శక్తిని వినియోగించుకునే యల్‌ఈడి బల్బులను, శక్తిని ఆదా చేసే ఫ్రిజ్, ఏసి, వాషింగ్ మిషిన్లను వాడాలి. శక్తి వినియోగం తక్కువగా ఉండే దిన చర్యను పాటించాలి. గీజర్ల వాడకాన్ని వీలైనంత తగ్గించాలి. ఇంటిని ఫాల్స్ రూఫింగ్ చేయించాలి. విద్యుత్తును ఉచితంగా అందిస్తే వ్యర్థం ఎక్కువ అవుతుంది. ఇంటి నిర్మాణంలో మెళుకువలతో విద్యుత్తు వాడకాన్ని తగ్గించవచ్చు. శిలాజ ఇంధనాలను పొదుపు చేస్తే, కాలుష్యాన్ని తగ్గించినట్లే అని గర్వపడాలి. ప్రపంచ జనాభాలో 13 శాతం మందికి విద్యుత్తు అందడం లేదని తెలుసుకొని విలాసాల కోసం విద్యుత్తును అనవసరంగా వ్యర్థం చేయరాదు.

పవర్ లేని సమాజం ఆర్థిక సంక్షోభంలో అవస్థలు పడుతుందని తెలుసుకోవాలి. జీవన ప్రమాణాలను పెంచేది శక్తి వినియోగం మాత్రమే. ప్రతి ఇంటికి సౌరశక్తిని విధిగా అందించాలి. ఒక రోజు తిండి లేకపోయినా మనిషి బతకగలడు, కాని ఒక్క క్షణం పవర్ లేకపోతే మనిషి ఊపిరి ఆగి పోయినంత పని అవుతున్నది. అంతటి అత్యవసర శక్తిని యుక్తితో ఆదా చేస్తూ, జాతీయాభివృద్ధిలో భాగస్వాములం అవుదాం.

- డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

ఎంపీ వద్దిరాజు ఎంబీబీఎస్ విద్యార్థిని దీప్తికి ఆశీస్సులు

ఖమ్మం, అక్టోబర్ 21: (నేటినిజం ప్రతినిధి): క్రమశిక్షణ,దృఢ సంకల్పం ,పట్టుదల ఉంటే మనిషి సాధించలేని దంటూ ఏది ఉండదని ఆచరణలో నిరూపించింది సరస్వతి పుత్రిక దీప్తిపేద కుటుంబానికి చెందిన దీప్తి కష్టపడి చదివి కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సోమవారం ఖమ్మం బుర హాన్ పురంలోని తన క్యాంప్ కార్యాలయంలో చదువుల తల్లి దీప్తిని శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు, ఆశీస్సులు అందజేశారు.ఖమ్మం నగరంలోని బొక్కలగడ్డకు చెందిన హమాలీ పని చేసే వెంకటేశ్వర్లు-మంగ దంపతుల కూతురు దీప్తి మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలలో చదివి పదవ తరగతిలో 10/10, ఇంటర్మీడియట్ లో 1000కి 958 మార్కులు సాధించి అందరి ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా దీప్తిని ఎంపీ రవిచంద్రతో కలిసి టీఆర్ఎస్ నాయకులు తోట రామారావు, తదితర ప్రముఖులు ప్రశంసించారు, శుభాకాంక్షలు చెప్పారు.

తిరుమల కొండపై హెలికాప్టర్ చక్కర్లు -భక్తుల అగ్రహం

తిరువతి, అక్టోబర్ 21:తిరుమల శ్రీవారి ఆలయంపై మరోసారి హెలికాప్టర్ చక్కర్లు కొట్టడం కలకలం రేపుతోంది. ఇవాళ ఉదయం స్వామివారి ఆలయానికి దగ్గర హెలికాప్టర్ వెళ్లింది. కొందరు భక్తులు గమనించి తమ మొబైల్స్‌లో రికార్డ్ చేశారు.. కొందరు భక్తులు ఈ విషయాన్ని టీటీడీ విజిలెన్స్ సిబ్బందికి ఫిర్యాదు చేశారు. ఆలయం మీదుగా వెళ్లిన ఈ హెలికాప్టర్ ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్లిందో టీటీడీ అధికారులు ఆరా తీస్తున్నారు. ఆగమశాస్త్రం ప్రకారం తిరుమల శ్రీవారి ఆలయం మీదుగా విమానాలు, హెలికాప్టర్లు ఎగరడం విరుద్ధం. అందుకే తిరుమలను నో ఫ్లై జోన్‌గా ప్రకటించాలని గతంలోనే.. పలు సందర్భాల్లో కేంద్రాన్ని టీటీడీ కోరింది. కేంద్ర పౌరవిమానయాన శాఖ దృష్టికి మాత్రం ఈ నిబంధన అమలు చేయడం వీలుకాదని తెలిపింది.

గత రెండు, మూడేళ్లుగా శ్రీవారి ఆలయం మీదుగా విమానాలు, హెలికాప్టర్లు ఎగిరిన సందర్భాలు చాలానే ఉన్నాయి. గతంలో అలాంటి ఘటనలు జరిగిన సమయంలో భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని టీటీడీ స్పందించింది. కొంతకాలంగా తరచూ విమానాలు, హెలికాప్టర్లు స్వామివారి ఆలయం మీదుగా వెళుతుండటం ఆందోళన కలిగిస్తోంది. అయితే ఇలా విమానాలు, హెలికాప్టర్లు ఆలయం మీదుగా చక్కర్లు కొట్టడంపై భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మరోవైపు గతేడాది జనవరిలో తిరుమల శ్రీవారి ఆలయాన్ని డ్రోన్ కెమెరాతో చిత్రీకరించిన వీడియో ఒకటి వైరల్ అయ్యింది. సోషల్ మీడియాలో ఈ వీడియో కనిపించిన వెంటనే టీటీడీ విజిలెన్స్ అధికారులు రంగంలోకి దిగారు. వెంటనే అతడ్ని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ఈ వీడియోను అప్‌లోడ్ చేసిన వ్యక్తి హైదరాబాద్ వాసిగా గుర్తించారు కేసుల కూడా నమోదు చేశారు. ఆ తర్వాత హర్యానకు చెందిన మరో వ్యక్తి కూడా తిరుమల నవిమానంలో డ్రోన్‌ను ఎగురవేశారు. ఈ విషయంలో కూడా వివాదాస్పదం అయ్యింది. ఆ తర్వాత మరో యువకుడు తిరుమల శ్రీవారి ఆలయంలోకి ఏకంగా మొబైల్ తీసుకెళ్లి.. లోపల వీడియోను తీశాడు. ఈ వీడియో కూడా వైరల్ కాగా అతడిపై కూడా కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు.

గతంలో కూడా తిరుమలలో శ్రీవారి ఆలయం మాత్రమే కాదు.. తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనం, పరకామణి భవనం, బాలాజీనగర్ పైగా నుంచి హెలికాప్టర్లు చక్కర్లు కొట్టిన ఘటనలు ఉన్నాయి. తిరుమల కొండపై తరచూ ఇలా హెలికాప్టర్లు ఎగరడంతో టీటీడీ అప్రమత్తం అయ్యింది.

వెంటనే టీటీడీ అధికారులు రేణిగుంటలోని విమానాశ్రయం అధికారులను సంప్రదించగా క్లారిటీ ఇచ్చారు. ఆ హెలికాప్టర్లు భారత వాయుసేనకు చెందినవిగా తెలిపారు.. ఇవి కడప బేస్ క్యాంపు నుంచి చెన్నైకి వెళ్తున్న సమయంలో ఇటుగా వచ్చినట్లు వివరణ ఇచ్చారు. జూన్‌లో కూడా విమానం తిరుమల శ్రీవారి ఆలయం మీదుగా వెళ్లింది.

ప్రాంతీయ విమానయాన సౌకర్యాన్ని ప్రోత్సహించే ఎన్ సీ ఏ పి 2016లో కీలక అంశంగా ఆర్ సీ ఎస్

న్యూఢిల్లీ, అక్టోబర్ 21:ప్రాంతీయ కనెక్టివిటీ పథకం (ఆర్ సీ ఎస్)- యుడీఏఎన్ (ఉడే దేశ్ కా ఆమ్ నాగరిక్) కింద అభివృద్ధి చేసిన మూడు విమానాశ్రయాలను ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి నుండి ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఇవి మధ్యప్రదేశ్‌లోని రేవా, ఛత్తీస్‌గఢ్‌లోని అంబికాపూర్, ఉత్తర ప్రదేశ్‌లోని సహరాన్‌పూర్ విమానాశ్రయాలు. త్వరలో వీటినుండి విమాన యాన సేవలు మొదలవుతాయి.

భారతదేశంలో మౌలిక సదుపాయాలను, కనెక్టివిటీని మెరుగుపరచడానికి ప్రభుత్వ సహకారంతో మొదలైన కార్యక్రమమే ఆర్ సీ ఎస్ -ఉడాన్. ముఖ్యంగా మారుమూల, వెనుకబడిన ప్రాంతాలకు విమాన ప్రయాణ సేవల కోసం దీన్ని రూపొందించారు. ఈ పథకం ఏడేళ్లుగా అమలులో ఉంది. భారత జాతీయ పౌర విమానయాన విధానం (ఎన్ సీ ఏపీ) 2016లో ఈ పథకం కీలక అంశం. 10 సంవత్సరాల దార్శనికతను దృష్టిలో పెట్టుకొని అక్టోబర్ 21, 2016న ఈ పథకాన్ని కేంద్ర పౌర విమానయాన శాఖ ప్రారంభించింది.

ఆర్ సీ ఎస్ - ఉడాన్ పథకం కింద ఏప్రిల్ 27, 2017న మొదటి విమానాన్ని ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఇది సిమ్లా నుండి ఢిల్లీకి ప్రయాణించింది. విమాన ప్రయాణ సేవలు లేని ప్రాంతాలలో విమానయాన మార్గాలను ఏర్పాటు చేయడం, బలోపేతం చేయడంపైన ఈ పథకం దృష్టి పెట్టింది. తద్వారా సామాన్య ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తోంది.

ఇప్పటివరకు, ఆరసీ ఎస్ - ఉడాన్ పథకాన్ని ఉపయోగించుకొని 144 లక్షల కంటే ఎక్కువ మంది ప్రయాణికులు ప్రయాణించారు. ఇది విమాన ప్రయాణ అందుబాటును పెంపొందించడంలో ఈ పథకం సాధించిన విజయంగా భావించాలి.

గత ఏడేళ్లలో ఉడాన్ పథకానికి సంబంధించిన పురోగతి ఈ విధంగా ఉంది. ఉడాన్ 1.0: అయిదు ఎయిర్‌లైన్స్ కంపెనీలకు 70 విమానాశ్రయాలకు సంబంధించి 128 విమాన మార్గాలను కేటాయించారు (కొత్తగా అందుబాటులోకి వచ్చిన 36 విమానా శ్రయాలతో సహా).ఉడాన్ 2.0: తక్కువ సేవలందించిన, అసలు సేవలందించని మొత్తం 73 విమానాశ్రయాల పేర్లను ప్రకటించారు. మొదటిసారిగా హెలిప్యాడ్‌లను కూడా అనుసంధా నించారు.

ఉడాన్ 3.0: పర్యాటక మంత్రిత్వ శాఖతో సమన్వయం చేసుకుంటూ, పర్యాటక మార్గాలను ఈ పథకం కింద చేర్చారు. వాటర్ ఏరోడ్రోమ్‌లను అనుసంధానించడానికి ప్రవేశపెట్టిన సీప్లేన్‌లతో పాటు, ఈశాన్య ప్రాంతంలోని అనేక మార్గాలను ఈ పథకం పరిధిలోకి తెచ్చారు.

ఉడాన్ 4.0: ఈశాన్య ప్రాంతాలు, కొండ ప్రాంతాలు, దీవులకు విమానయానం పెరిగేలా ప్రోత్సాహాన్ని అందించింది. హెలికాప్టర్లు , సీప్లేన్ల నిర్వహణను ఏకీకరించారు.

ఉడాన్ 5లో వివిధ వర్షన్లు - 5.0, 5.1, 5.2, 5.3 , 5.4 నాలుగు వర్షన్లు విజయం సాధించిన తరువాత, వాటాదారుల అభిప్రాయం ఆధారంగా నూతన అంశాలను చేర్చి ఆర్ సీ ఎస్ - ఉడాన్ 5వ వెర్షన్‌ను పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ప్రారంభించింది.ఉడాన్ 5.0లో కేటగిరీ-2 (20-80 సీట్లు) , కేటగిరీ-3 (80 కంటే ఎక్కువ సీట్లు) విమానయాన సేవలపై దృష్టి సారించారు. అదేవిధంగా, 600 కి.మీ పరిమితిని తొలగించారు. ప్రయాణ ప్రారంభ విమానాశ్రయానికి, గమ్యస్థాన విమానాశ్రయానికి మధ్య దూరంపై ఎటువంటి పరిమితి లేదు. కార్యకలాపాలకు సిద్ధంగా ఉన్న లేదా త్వరలో అందుబాటులోకి వచ్చే విమానాశ్ర యాలను అనుసంధానించే మార్గాలకు అయిదో వెర్షన్లో ప్రాధాన్యతనిచ్చారు. దాంతో అప్పటికే కేటాయించిన మార్గాలలో వెంటనే విమానయాన సేవలకు మార్గం సుగమం అయింది. పర్యవసానంగా, ఆయా ఎయిర్‌లైన్ సంస్థలు తమకు కేటాయించిన మార్గాలలో 4 నెలల్లోపు కార్యకలాపా లను ప్రారంభించవలసి ఉంటుంది. తమ కార్యకలాపాలను మరింత మెరుగ్గా రూపొందించుకోవడానికి ఇది సహాయపడుతుంది కాబట్టి వారు ఈ మార్పును స్వాగతిస్తున్నారు.

దీని తర్వాత ఉడాన్ 5.1 వర్షన్ అందుబాటులోకి వచ్చింది. ఆర్ సీ ఎస్ -ఉడాన్ కు సంబంధించిన ఈ వెర్షన్ ను హెలికాప్టర్ మార్గాల కోసం ప్రత్యేకంగా రూపొందించారు. హెలికాప్టర్ నిర్వాహకుల కోసం కార్యకలాపాల పరిధిని పెంచారు. వీజీ ఎఫ్ ను పెంచారు. విమాన యాన రేట్ల పరిమితులను తగ్గించారు. ఈ పథకం కింద కనీసం ఒక ప్రయాణ ప్రారంభ విమానాశ్రయం లేదా గమ్యస్థాన విమానాశ్రయం ప్రాధాన్యతా ప్రాంతంలో ఉంటుంది. హెలికాప్టర్ ప్రయాణానికి సంబంధించి ప్రారంభంలోగానీ, గమ్యస్థానంగానీ ఒక హెలిపోర్ట్ ఉంటే విమానయాన కనెక్టివిటీ పెరుగుతుంది. నిర్వాహకులకు లాభదాయకంగా ఉండేలా వీజీఎఫ్ పరిమితులను సరళీకరించారు. ప్రయాణికులకు విమానయానమనేది సరసమైన రేట్లకు లభించేలా ఛార్జీల పరిమితులను తగ్గించారు.

దీని తరువాత, దేశంలోని మారుమూల, ప్రాంతీయ ప్రాంతాలకు కనెక్టివిటీని మరింత మెరుగపరచడానికి, సాధించడానికిగాను చిన్న విమానాల (20 సీట్ల లోపు) ద్వారా పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి ఉడాన్ 5.2 అమల్లోకి వచ్చింది. చిన్న విమానాల నిర్వాహకులకు ప్రయోజనకరంగా వుండేలా ఈ పథకాన్ని తయారు చేశారు. ఏ త్రైమాసికంలోనైనా వార్షికంగా కోట్ చేసిన ఆర్‌సీ ఎస్ సీట్లలో గరిష్టంగా 40 శాతం కనిష్టంగా 10 శాతం సీట్లను ఆపరేట్ చేయడానికి అనుమతించారు..

కాలం పూర్తికాకముందే నిలిపివేసిన లేదా బహుళ కారణాల వల్ల రద్దయిన లేదా తొలగించిన విమాన మార్గాలను నిర్వహించడానికిగాను ప్రత్యేక బిడ్డింగ్ ను వివిధ దశలుగా కేంద్ర విమానయానశాఖ ప్రారంభించింది. గతంలో గుర్తించిన మార్గాల్లో పాయింట్-టు-పాయింట్ ఎయిర్ కనెక్టివిటీని మరింత మెరుగుపర చడానికిగాను, ఉడాన్ 5.3, ఉడాన్ 5.4 కింద అన్ని వర్గాల ఎయిర్‌లైన్ ఆపరేటర్ల బిడ్ల ద్వారా ఆహ్వానించారు. పర్యవసానంగా ఉడాన్ 5.3ని జనవరి 2024లో ప్రారంబించారు. ఉడాన్ 5.4 రాబోతున్నది.

విమానయాన పరిశ్రమ వృద్ధికి అండదండలు

ఆర్ సీ ఎస్ - ఉడాన్ కింద గత ఏడేళ్లలో అనేక కొత్తవి, విజయం సాధించిన విమానయాన సంస్థలు వచ్చాయి. అవి పౌర విమానయాన పరిశ్రమ వృద్ధికి దోహదపడుతున్నాయి. ఈ పథకం స్థిరమైన వ్యాపార నమూనాను ప్రారంభించడానికి, అభివృద్ధి చేయడానికిగాను ఎయిర్‌లైన్ ఆపరేటర్లకు సహాయపడింది. అంతే కాకుండా ఈ పథకం చిన్న ప్రాంతీయ విమానయాన సంస్థలైన ఫ్లై బిగ్, స్టార్ ఎయిర్, ఇండియా పన్ ఎయిర్, ఫ్లై 91 సంస్థలు వారి వ్యాపారాలను మెరుగుపరుచుకోవడానికి వీలుగా అవకాశాలను అందిస్తోంది. ఎయిర్ లైన్ వ్యాపారరంగంలో అనుకూలమైన వ్యవస్థ ఏర్పడిందనడానికి ఆయా సంస్థలు సాధిస్తున్న విజయాలే నిదర్శనం.

అన్ని పరిమాణాల్లో నూతన విమానాల కోసం డిమాండ్

ఈ పథకం విస్తరించేకొద్దీ కొత్త విమానాలకు డిమాండు కూడా పెరుగుతోంది. అంతే కాకుండా అప్పటివరకూ వున్న విమానాల వ్యాపార విస్తృతి కూడా పెరుగుతోంది. ఈ పెరుగుదల విమానాల సమగ్ర శ్రేణికి కారణమైంది. హెలికాప్టర్లు, సీప్లేన్లు, 3-సీట్ ప్రొపెల్లర్ విమానాలు, జెట్ విమానాలు ఇందులో ఉన్నాయి. ప్రస్తుతం, ఎయిర్‌బస్ 320/321, బోయింగ్ 737, ఏటీఆర్ 42, 72, డిహెచ్ సీ క్యూ400, ట్విన్ ఓటర్, ఎంబ్రయర్ 145, 175, టెక్నామ్ పీ2006టి, సెస్నా 208బి గ్రాండ్ కారవాన్ ఈఎక్స్, డార్నియర్ 228, ఎయిర్‌బస్ హెచ్ 130, బెల్ 407 మొదలైన విమానాలు ఆయా ఆర్ సీ ఎస్ మార్గాలలో నిత్యం సేవలందిస్తున్నాయి. నూతన విమానాల కోసం భారతదేశ విమానయాన సంస్థలు ఇచ్చిన ఆర్డర్లను చూస్తే దేశంలో నూతన విమానాల కోసం డిమాండు పెరిగిందనే విషయం తెలుస్తోంది. రాబోయే 10-15 సంవత్సరాలలో 1,000 కి పైగా కొత్త విమానాలు రాబోతున్నాయి. ప్రస్తుతం దేశంలో వివిధ విమాన యాన సంస్థలు సుమారు 800 విమానాలను నడుపుతున్నాయి. ఈ సంఖ్యతో పోలిస్తే రాబోయే సంవత్సరాలలో విమానాల సంఖ్య గణనీయంగా పెరగబోతున్నది.

ఆర్ సీ ఎస్ - ఉడాన్ పథకం అనేది టైర్-2 , టైర్-3 నగరాలకు విమానయాన సేవలను అందించడానికి మాత్రమే ఉద్దేశించినది కాదు. ఇది అభివృద్ధి చెందుతున్న పర్యాటక రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి కూడా దోహదం చేస్తుంది. ఉడాన్ 3.0 కింద ఈశాన్య ప్రాంతంలోని అనేక గమ్యస్థానాలను కలుపుతూ పర్యాటక మార్గాలను ప్రకటించారు. ఉడాన్ 5.1 అనేది పర్యాటకం, ఆతిథ్య రంగాలను, స్థానిక ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడానికి , కొండ ప్రాంతాలలో హెలికాప్టర్ సేవలను విస్తరించడానికి ఉద్దేశించింది.

ఈ కార్యక్రమం భుజరహో, దియోఘర్, అమృత్‌సర్, కిషన్‌గఢ్ (అజ్మీర్) వంటి గమ్యస్థానాలను విజయవంతంగా కలిపింది. ఈ పర్యాటక కేంద్రాలు ఆధ్యాత్మిక పర్యాటక రంగంలో కీలకంగా ఉన్నాయి.. పానిఘాట్, జిరో, హోలోంగి, తేజు విమానాశ్రయాల కారణంగా మొత్తం ఈశాన్య ప్రాంత పర్యాటక పరిశ్రమ గణనీయమైన పురోగతిని సాధిస్తోంది. ఆయా ప్రాంతాలకు ప్రయాణం సులభతరమైంది. ఈ పథకం భారతీయ విమానయాన పటంలోకి అగట్టి ద్వీపాన్ని తీసుకురావడం ద్వారా మరో ముఖ్యమైన విషయం. లక్షద్వీప్ లో పర్యాటకరంగాన్ని మరింత బలోపేతం చేసింది.

ముంద్రా (గుజరాత్) నుండి అరుణాచల్ ప్రదేశ్‌లోని తేజు వరకు, హిమాచల్ ప్రదేశ్‌లోని కులు నుండి తమిళనాడులోని సేలం వరకు, దేశవ్యాప్తంగా 34 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆర్ సీఎస్ - ఉడాన్ ద్వారా కనెక్ట్ చేశారు. ఉడాన్ కింద మొత్తం 86 ఏరోడ్రోమ్‌లు కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి. ఈశాన్య ప్రాంతంలో రెండు హెలిపోర్ట్‌లతో పాటు పది విమానాశ్రయాలు తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి. ఉడాన్ కింద పని చేస్తున్న దర్భంగా, ప్రయాగ్‌రాజ్, హుబ్లీ, బెల్గాం, కన్నూర్ మొదలైన అనేక విమానాశ్రయాలను ఆర్ సీ ఎస్ కిందకురాని వాణిజ్య విమానాలు కూడా ఉపయోగించుకుంటున్నాయి. కాబట్టి అవి నేడో రేపో ఆర్థికంగా నిలదొక్కుకుంటాయి.

హైదరాబాద్‌లో నేడు "పంచాయతీ సమ్మేళనం"

హైదరాబాద్, అక్టోబర్ 21:కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ అక్టోబరు 22న హైదరాబాద్‌లోని 'నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీ రాజ్' (ఎన్ఐఆర్‌డి అండ్ పిఆర్) ప్రాంగణంలో 'పంచాయతీ సమ్మేళనం' ఏర్పాటు చేసింది. ''జీవన సౌలభ్యం: చివరి అంచె వరకూ మెరుగైన సేవలు'' ఇతివృత్తంతో నిర్వహించే ఈ సదస్సును పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి శ్రీ వివేక్ భరద్వాజ్ ప్రారంభిస్తారు. ఆయనతో పాటు 'ఎన్ఐఆర్‌డి అండ్ పిఆర్' డైరెక్టర్ జనరల్ డాక్టర్ జి.నరేంద్ర కుమార్, మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ అలోక్ ప్రేమ్ నాగర్, తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్-గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి శ్రీ డి.ఎస్.లోకేష్ కుమార్ కూడా ఇందులో పాలుపంచుకుంటారు.

ఈ సమ్మేళనంలో భాగంగా నాలుగు ప్రాంతీయ చర్చాగోష్ఠులను ఏర్పాటు చేశారు. ఈ మేరకు అక్టోబరు 22 నాటి తొలి గోష్ఠిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, గుజరాత్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, మిజోరం, ఒడిషా రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొంటారు. ఈ సందర్భంగా చిట్టచివరి అంచెలో సేవా ప్రదానంతో ముడిపడిన పంచాయతీ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ఈ అంశంలో సవాళ్లు, అవకాశాలు, అనుభవాలు వగైరాలను పంచుకుంటారు. ఇందులో భాగంగా భాషానువాదం కోసం 'భాషిణి', సమాచార ఆదానప్రదానాలకు 'యునిసెఫ్ ర్యాపిడ్‌ప్రో', ఆన్‌లైన్ సేవల కోసం 'సర్వీస్‌ప్లస్' వంటి సార్వజనీన డిజిటల్ ఉపకరణాల వినియోగం తదితర అంశాలపై చర్చిస్తారు.

చిట్టచివరి అంచెదాకా సేవా ప్రదాసం విస్తరణ ద్వారా జీవన సౌలభ్యం మెరుగుదల లక్ష్యం దిశగా పంచాయతీ సమ్మేళనం ఓ కీలక ముందడుగు. ఆయా రాష్ట్రాల వ్యూహాలు, ఉత్తమ పద్ధతులు, ఆలోచనలను పంచుకోవాలన్నది ఈ సదస్సు ధ్యేయం. చివరి అంచెదాకా సేవల లభ్యత మెరుగుదల, సమర్థ పాలన సౌలభ్యాన్ని వేగిరపరచడంపై ఇది ప్రధానంగా దృష్టి సారిస్తుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో సేవలపై అంచనాలతోపాటు నాణ్యత పెంపుపై శ్రద్ధ వహిస్తుంది. వీటితోపాటు గ్రామీణ సేవలపై విస్తృత అంచనాల రూపకల్పన పరిజ్ఞానం గురించి 'ఎన్ఐఆర్‌డి అండ్ పిఆర్' అవగాహన కల్పిస్తుంది. సేవా ప్రదానం మెరుగు దిశగా వర్ధమాన సాంకేతిక పరిజ్ఞానాల వినియోగంపై అధ్యయనాల గురించి వాధ్వాని ఫౌండేషన్ సోదాహరణంగా వివరిస్తుంది.

ఆదోనిలో వివాహిత ఆత్మహత్య..

కర్నూలు , అక్టోబర్ 21:అనుమానం పెనుభూతమై ఓ వివాహిత ప్రాణాలను బలిగొంది. భర్త వేధింపులు భరించలేక భార్య ఆత్మహత్య చేసుకున్న ఘటన కర్నూలు జిల్లా ఆదోనీలో చోటు చేసుకుంది. ఇవాళ వెలుగు చూసిన ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఆదోనీలోని అమరావతి నగర్‌కు చెందిన శ్రీనివాసులు ఆదోని వాటర్ వర్క్స్‌లో లైన్‌మెన్‌గా పని చేస్తున్నాడు. ఇతనికి మూడేళ్ల క్రితం ఆదోని వాల్మీకి నగర్‌కు చెందిన పావనితో వివాహం జరిగింది. కాగా శ్రీనివాసులుకు ఇది రెండో సంబంధం. ప్రస్తుతం వారికి ఎనిమిది నెలల కుమార్తె కావ్య ఉంది. అన్యోన్యంగా సాగుతున్న వారి దాంపత్య జీవితంలోకి అనుమానం పెనుభూతమై వచ్చింది. భార్య పావనిపై భర్త శ్రీనివాసులు అనుమానం పెంచుకున్నాడు.

దీంతో అప్పటి నుంచి భర్త పావనిని వేధింపులకు గురి చేసేవాడు. వీటికి తోడు తోటి ఆడపడుచుల సూటీ పోటీ మాటలు ఆమెను మరింత కుంగతీసాయి. దీంతో పావని తీవ్ర మనోవేదనకు గురయింది. ఒక్కొక్కసారి భార్యను శ్రీనివాసులు కొట్టేవాడు కూడా. తీవ్ర మనస్తాపానికి గురైన పావని ఇక ఈ వేధింపులు భరించలేక ఆదివారం ఉదయం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కొంత సేటికి దీన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.దీంతో హుటాహుటిన పోలీసులు

మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేసింది. సమాజంలోని మహిళలు, యువత సాధికారత సాధించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుంది: ప్రధాని

న్యూఢిల్లీ, అక్టోబర్ 21:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు ఉత్తర ప్రదేశ్‌లోని వారణాసిలో పలు అభివృద్ధి పథకాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. రూ.6,100 కోట్లకు పైగా విలువైన పలు విమానాశ్రయాల ప్రాజెక్టులతో పాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు ఇందులో ఉన్నాయి.

ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ ఆర్‌జె శంకర కంటి ఆసుపత్రిని ఇవాళ ఉదయం ప్రారంభించినట్లు తెలిపారు. అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేసిన ఈ రోజు కాశీకి శుభ సందర్భమమని అన్నారు. వృద్ధులు, చిన్నారులకు ఎంతగానో ఉపయోగపడుతు ందన్నారు. అభివృద్ధి ప్రాజెక్టుల గురించి ప్రస్తావిస్తూ.. బాబత్‌పూర్ విమానాశ్రయం, ఆగ్రా సర్సావా పూర్‌కు చెందిన సర్సావా విమానాశ్రయంతో సహా ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్‌లలో విమానాశ్రయ టెర్మినళ్లను ప్రారంభించినట్లు గుర్తు చేశారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, క్రీడలు, ఆరోగ్య సంరక్షణ, పర్యాటకం తదితర రంగాలకు సంబంధించిన అభివృద్ధి ప్రాజెక్టులను వారణాసికి అంకితం చేశామని, ఇది ప్రజలకు అందే సేవలను మెరుగుపరచటమే కాకుండా యువతకు ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయని పేర్కొన్నారు. కొద్ది రోజుల కిందట అభిధమ్మ దివాస్‌లో పాల్గొన్న విషయాన్ని గుర్తు చేసిన మోదీ.. బుద్ధ భగవానుడి భూమి అయిన సారనాథ్ అభివృద్ధికి సంబంధించి కోట్లాది రూపాయల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ఈ రోజు ప్రారంభించిన విషయాన్ని ప్రస్తావించారు. పాళీ, ప్రాకృత భాషలతో సారనాథ్, వారణాసిలకు ఉన్న అనుబంధాన్ని తెలిపిన ప్రధాని.. ఇటీవల వాటికి ప్రాచీన భాష హోదాను ఇచ్చినట్లు తెలిపారు. గ్రంథాల్లో ఉపయోగించే భాషలకు ప్రాచీన భాష హోదా కల్పించడం గర్వకారణమన్నారు. ఇవాళ ప్రారంభించిన, శంకుస్థాపన చేసిన అభివృద్ధి పథకాలకు సంబంధించి కాశీ, దేశ ప్రజలకు అభినందనలు తెలియజేశారు.

వారణాసి ప్రజలకు సేవ చేసే అవకాశం వచ్చినప్పుడు మూడు రెట్లు ఎక్కువగా పనిచేస్తానని ఇచ్చిన హామీని గుర్తు ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడిన 125 రోజుల్లోనే రూ.15 లక్షల కోట్లకు పైగా విలువైన వివిధ పథకాలు, ప్రాజెక్టుల పనులు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. వీటిలో అత్యధిక భాగం పేదలు, రైతులు, యువతకు కేటాయించినట్లు తెలిపారు. దశాబ్దం కిందట పత్రికల్లో వచ్చే కుంభకోణాల గురించి చర్చ జరిగేదని, కానీ ఇప్పుడు ప్రతి ఇంట్లో రూ.15 లక్షల కోట్ల పనులపై చర్చ జరుగుతోందన్నారు. దేశ ప్రగతితో పాటు ప్రజల డబ్బును ప్రజల కోసం ఖర్చు చేయాలని దేశం కోరుకుందని, దీనికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ అత్యంత నిజాయితీతో పనిచేస్తుందని అన్నారు.

ప్రజలకు అందించే సేవలను మెరుగుపరచడం, పెట్టుబడుల ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం అనే రెండు ప్రధాన లక్ష్యాలతో గత పదేళ్లలో దేశంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం భారీగా పనులు ప్రారంభించిందని ప్రధాన మంత్రి చెప్పారు. అధునాతన రహదారుల అభివృద్ధి పనులు, కొత్త మార్గాల్లో రైల్వే లైన్లను వేయడం, కొత్త విమానాశ్రయాల ఏర్పాటు వంటి వాటిని ఉదాహరణలుగా చెబుతూ.. ఇవన్నీ ప్రజలకు సౌలభ్యాన్ని పెంచుతాయని, అదే సమయంలో ఉపాధిని కల్పిస్తాయని అన్నారు. బాబత్‌పూర్ విమానాశ్రయానికి రహదారి నిర్మాణం వల్ల ప్రయాణికు లకు లాభం జరగటమే కాకుండా వ్యవసాయం, పరిశ్రమలు, పర్యాటక రంగాలకు ఊతం లభిస్తుందన్నారు. విమానాల విషయంలో నిర్వహణ సామర్థ్యాన్ని పెంచడానికి బాబత్‌పూర్ విమానాశ్రయ విస్తరణకు ఇప్పటికే పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు.

దేశంలోని విమానాశ్రయాలు, వాటిలో అత్యద్భుతమైన సదుపాయాలున్న అద్భుత భవంతులు ప్రపంచ వ్యాప్తంగా చర్చనీయాంశంగా ఉన్నాయని ఆయన అన్నారు. 2014లో కేవలం 70 విమానాశ్రయాలు మాత్రమే ఉండేవని, ప్రస్తుతం పాత విమానాశ్రయాల పునరుద్ధరణ పనులతో పాటు 150కి పైగా విమానాశ్రయాలు ఉన్నాయని పేర్కొన్నారు. గత ఏడాది అలీగఢ్, మొరాదాబాద్, శ్రావస్తి, చిత్రకూట్ విమానాశ్రయాలతో సహా దేశంలోని డజనుకు పైగా విమానాశ్రయాల్లో నూతన సదుపాయాల నిర్మాణం పూర్తి అయిందని ఆయన తెలిపారు. అయోధ్యలోని అంతర్జాతీయ విమానాశ్రయం ప్రతిరోజూ రామ భక్తులకు స్వాగతం పలుకుతోందన్నారు. శిథిలావస్థలో ఉన్న రోడ్లను తిట్టిపోసుకునే గతానికి భిన్నంగా నేడు ఉత్తరప్రదేశ్‌ను 'ఎక్స్ ప్రెస్ రహదారుల రాష్ట్రం'గా పిలిస్తున్నారని గుర్తుచేశారు. అత్యధిక అంతర్జాతీయ విమానాశ్రయాలు ఉన్న రాష్ట్రంగా నేడు రాష్ట్ర ప్రసిద్ధి చెందిందని ఆయన అన్నారు. నోయిడాలోని జెవార్‌లో త్వరలో భారీ అంతర్జాతీయ విమానాశ్రయంతో నిర్మించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులతో పాటు రాష్ట్ర యంత్రాంగానికి ఆయన అభినందనలు తెలియజేశారు.

వారణాసి అభివృద్ధి చెందుతోన్న వేగం పట్ల వారణాసి పార్లమెంటు సభ్యుడిగా సంతృప్తి వ్యక్తం చేసిన ప్రధాన మంత్రి మోదీ.. అభివృద్ధి, సాంస్కృతిక వారసత్వం కలిసి నాగే కాశీని పట్టణాభివృద్ధిలో ఒక ఆదర్శ నగరంగా తీర్చిదిద్దాలన్న తన కలను పునరుద్ఘాటించారు. బాబా విశ్వనాథ్ మహత్తరమైన, దివ్యమైన క్షేత్రం.. రుద్రాక్ష కన్వెన్షన్ సెంటర్, రింగ్ రోడ్డు, గంజారి స్టేడియం వంటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, రోప్ వే వంటి ఆధునిక సౌకర్యాలతో నేడు కాశీ గుర్తింపు పొందిందన్నారు. నగరంలోని విశాలమైన రోడ్లు, గంగానది అందమైన ఘాట్లు ప్రతి ఒక్కరినీ ఆకర్షిస్తున్నాయి అని అన్నారు.

కాశీని, పూర్వాంచల్‌ను వాణిజ్య, వ్యాపార కార్యకలాపాలకు పెద్ద కేంద్రంగా మార్చడానికి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోంది.. గంగా నదిపై 6 వరుసల రహదారి, రైల్వే లైన్లతో కూడిన కొత్త రైలు-రోడ్డు వంతెన నిర్మాణానికి ఆమోదం లభించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఇది వారణాసి, చందౌలి ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు.

కాశీ ఇప్పుడు క్రీడలకు చాలా పెద్ద కేంద్రంగా మారుతోంది అని మోదీ అన్నారు. పునరుద్ధరించిన సిగ్రా స్టేడియం ఇప్పుడు ప్రజలకు అందుబాటులో ఉందని, క్రీడలకు ఆధునిక సౌకర్యాలతో పాటు జాతీయ పోటీల నుంచి ఒలింపిక్స్ వరకు సన్నద్ధం అయ్యేందుకు ఈ కొత్త స్టేడియంలో ఏర్పాట్లు చేశామని తెలిపారు. కాశీలోని యువ క్రీడాకారుల సామర్థ్యం గురించి మాట్లాడుతూ.. పార్లమెంటు సభ్యుల క్రీడా పోటీల సందర్భంగా ఇది స్పష్టంగా కనిపించిందన్నారు. ఇప్పుడు పూర్వాంచల్‌లోని యువకులు పెద్ద పోటీలకు సిద్ధం కావడానికి మంచి సౌకర్యాలు కల్పించినట్లు పేర్కొన్నారు.

మహిళలు, యువత సాధికారత సాధించినప్పుడే సమాజాభివృద్ధి జరుగుతుందన్న మోదీ.. ప్రభుత్వం మహిళలకు కొత్త శక్తిని ఇచ్చిందని తెలిపారు. ముద్ర యోజన వంటి పథకాల ద్వారా కోట్లాది మంది మహిళలు సొంతంగా వ్యాపారాలు ప్రారంభించడానికి రుణాలు పొందారని ఆయన పేర్కొన్నారు. ఈ రోజు గ్రామాల్లో 'లకపతి దీదీ (లక్షాధికారులైన మహిళలు)'లను తయారు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని, మహిళలు డ్రోన్ పైలట్లుగా కూడా మారుతున్నారని అన్నారు. శివుడు కూడా అన్నపూర్ణా దేవి నుండి భిక్షాటన కోరతాడన్న విశ్వాసం కాశీలో ఉందని చెప్పిన మోదీ.. వికసిత్ భారత్ లక్ష్యం కోసం నారీశక్తిని ప్రతి కార్యక్రమానికి కేంద్రంగా ఉంచేందుకు ఈ విశ్వాసం ప్రభుత్వాన్ని ప్రేరేపించిందని అన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద వారణాసి మహిళలతో సహా లక్షలాది మంది మహిళలకు సొంత ఇళ్లు ఇచ్చామని ఆయన ఉద్ఘాటించారు. మరో మూడు కోట్ల ఇళ్లను నిర్మించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, పీఎం ఆవాస్ పథకం కింద ఇంకా ఇళ్లు అందని మహిళలకు ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. కుళాయి నీళ్లు, ఉజ్వల గ్యాస్, విద్యుత్తును అందించడంతో పాటు కొత్తగా తీసుకొచ్చిన పీఎం సూర్యఘర్ ఉచిత విద్యుత్ పథకం మహిళల జీవితాలను మరింత సులభతరం చేస్తుందని అన్నారు. ఉచిత విద్యుత్ ద్వారా ప్రయోజనం పొందడానికి, సంపాదించడానికి వీలు కల్పిస్తుందని పేర్కొన్నారు.

''మన కాశీ బహుముఖ సాంస్కృతిక నగరం. శంకరుని పవిత్ర జ్యోతిర్లింగం, మణికర్ణిక వంటి మోక్ష తీర్థం. సారనాథ్ వంటి జ్ఞాన ప్రదేశం" అని మోదీ అన్నారు. దశాబ్దాల తర్వాత మాత్రమే బనారస్ అభివృద్ధికి ఏకకాలంలో ఇన్ని పనులు జరిగాయని ఆయన వ్యాఖ్యానించారు. వారణాసి విషయంలో పేలవమైన అభివృద్ధి, పురోగతిపై గత ప్రభుత్వాలను ప్రశ్నించిన మోదీ.. తమ ప్రభుత్వం ఏ పథకంలోనూ ఎలాంటి వివక్ష లేకుండా సబ్ కా సాథ్ మంత్రం, సబ్ కా విశ్వాస్ మంత్రంతో పనిచేస్తోందని తెలిపారు. ప్రభుత్వం మాటకు కట్టుబడి ఉందని, ఇచ్చిన మాట ప్రకారం అయోధ్యలో నిర్మించిన బ్రహ్మాండమైన రామ మందిరాన్ని ఉదహరించారు. విధాన సభ, లోక్ సభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన చారిత్రాత్మక ఘట్టాన్ని ఆయన ప్రస్తావించారు. ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేయడం, వెనుకబడిన తరగతుల కమిషన్‌కు రాజ్యాంగ హోదా కల్పించడం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించడం వంటి ఇతర విజయాల గురించి ఆయన మాట్లాడారు. "చిత్తశుద్ధితో పనిచేశాం. సదుద్దేశంతో విధానాలను అమలు చేశాం. దేశంలోని ప్రతి కుటుంబం జీవితాలను మెరుగుపర్చడానికి కృషి చేస్తున్నాం'' అని ప్రధాని మోదీ అన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల ఫలితంగా దేశ ప్రజలు తమకు ఆశీస్సులు ఇస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల హర్యానాలో అధికారంలో ఉన్న తమ పార్టీనే మూడో సారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. జమ్మూ కాశ్మీర్‌లో రికార్డు స్థాయిలో ఓట్లు వచ్చాయని ఆయన పేర్కొన్నారు.

వారసత్వ రాజకీయాలు దేశానికి, ముఖ్యంగా యువతకు పెనుముప్పు అని పేర్కొన్న ప్రధాన మంత్రి.. ఇటువంటి రాజకీయాలు తరచుగా యువతకు అవకాశాలను దూరం చేస్తాయని వివరించారు. రాజకీయ నేపథ్యం లేని లక్ష మంది యువకులను రాజకీయాల్లోకి తీసుకురావాలని ఎర్రకోట నుంచి పిలుపునిచ్చినట్లు గుర్తు చేశారు. దీనివల్ల అవినీతి, కుటుంబపరమైన స్వార్థ ఆలోచనలను నిర్మూలించవచ్చని, తద్వారా దేశ రాజకీయాల దశదిశ మారుతుందని ప్రధానంగా చెప్పారు. కాశీ, ఉత్తర్ ప్రదేశ్ యువతను ప్రోత్సహిస్తూ, "ఈ కొత్త రాజకీయ ఉద్యమానికి యువత కేంద్ర బిందువు కావాలని నేను కోరుతున్నాను. కాశీ పార్లమెంటు సభ్యుడిగా వీలైనంత ఎక్కువ మంది యువతను ముందుకు తీసుకురావడానికి కట్టుబడి ఉన్నాను" అని వ్యాఖ్యానించారు. ప్రసంగాన్ని ముగిస్తూ.. కాశీ యావత్ దేశానికి అభివృద్ధి విషయంలో కొత్త ప్రమాణాలకు చిహ్నంగా నిలుస్తుందని అన్నారు. ఈ రోజు ప్రారంభించిన నూతన అభివృద్ధి పనులకు సంబంధించి రాష్ట్రా, కాశీ ప్రజలను ఆయన అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఉత్తర ప్రదేశ్ గవర్నర్ శ్రీమతి ఆనందీబెన్ పటేల్, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ యోగి ఆదిత్యనాథ్, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అనుసంధానాన్ని పెంచాలన్న నిబద్ధతకు అనుగుణంగా వారణాసిలోని లాల్ బహదూర్ శాస్త్రి అంతర్జాతీయ విమానాశ్రయంలో సుమారు సుమారు రూ.2870 కోట్లతో రన్ వే విస్తరణ, కొత్త టెర్మినల్ నిర్మాణం, దాని అనుబంధ పనులకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారు. సుమారు రూ.570 కోట్లతో ఆగ్రా విమానాశ్రయంలో, సుమారు రూ.910 కోట్లతో దర్భంగా విమానాశ్రయంలో, సుమారు రూ.1550 కోట్లతో బాగ్డోగ్రా విమానాశ్రయంలో నిర్మించనున్న నూతన సివిల్ ఎన్‌క్లేవ్‌ల కు శంకుస్థాపన చేశారు.

రూ.220 కోట్లకు పైగా విలువ చేసే రేవా విమానాశ్రయం, మా మహామాయా విమానాశ్రయం, అంబికాపూర్, సర్సావా విమానాశ్రయం కొత్త టెర్మినల్ భవనాలను ప్రధాని ప్రారంభించారు. ఈ విమానాశ్రయాల మొత్తం ప్రయాణికుల నిర్వహణ సామర్థ్యం ఏటా 2.3 కోట్లకు పైకి చేరుకుంటుంది. ఈ విమానాశ్రయాల డిజైన్లు ఆయా ప్రాంతంలోని సాంస్కృతిక వారసత్వ నిర్మాణాలను తెలియజేస్తాయి.

క్రీడలకు అత్యున్నత, నాణ్యమైన మౌలిక సదుపాయాలను కల్పించాలన్న తమ దార్శనికతకు అనుగుణంగా..ఖేలో ఇండియా పథకం, స్మార్ట్ సిటీ మిషన్ కింద రూ.210 కోట్లకు పైగా విలువ చేసే వారణాసి స్పోర్ట్స్ కాంప్లెక్స్ పునర్నిర్మాణానికి సంబంధించిన 2, 3 దశలను ప్రధాన మంత్రి ప్రారంభించారు. నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, క్రీడాకారుల హాస్టళ్లు, స్పోర్ట్స్ సైన్స్ సెంటర్, వివిధ క్రీడల గ్రౌండ్లు, ఇండోర్ షూటింగ్ రేంజ్‌లు, కంబాట్ స్పోర్ట్స్ ఎరీనాలతో అత్యాధునిక స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను ఈ ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్నారు. లాల్‌పూర్‌లోని డాక్టర్ భీంరావ్ అంబేద్కర్ స్పోర్ట్స్ స్టేడియంలో 100 పడకల బాలికల, బాలుర హాస్టళ్లను, పబ్లిక్ పెవిలియన్‌ను ఆయన ప్రారంభించారు.

సారనాథ్‌లో బౌద్ధమత సంబంధిత ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధి పనులను ప్రధాని మోదీ ప్రారంభించారు. పాదచారులకు అనుగుణంగా ఉండే ఏర్పాటు, కొత్త మురుగునీటి కాల్వలు, డ్రైనేజీ వ్యవస్థను అప్‌గ్రేడ్ చేయటం, స్థానిక హస్తకళల విక్రేతలను ప్రోత్సహించడానికి ఆధునిక డిజైనర్ విక్రయ కేంద్రాలతో కూడిన వ్యవస్థీకృత వ్యాపార జోన్లతో పాటు ఇతర పనులు ఇందులో ఉన్నాయి. బనాసూర్ టెంపుల్, గురుధామ్ టెంపుల్ వద్ద పర్యాటక అభివృద్ధి పనులతో పాటు పార్కుల సుందరీకరణ, పునర్నిర్మాణం వంటి పలు కార్యక్రమాలను ప్రధాని ప్రారంభించారు.

మదర్సాల విషయంలో సుప్రీంకోర్టు స్టే

న్యూఢిల్లీ అక్టోబర్ 21 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ఏజెన్సీ) : మదర్సాల విషయంలో బాలల హక్కుల పరిరక్షణ కమిషన్(ఔఅఖఅఖీ) సిఫార్సులపై సుప్రీంకోర్టు స్టే ఇచ్చింది.

విద్యాహక్కు చట్టాన్ని పాటించడం లేదని ఆరోపిస్తూ ప్రభుత్వ నిధులతో నడిచే మదర్సాలను మూసేయాలని కేంద్రం, రాష్ట్రాలు తీసుకున్న తదుపరి చర్యలపైన సుప్రీంకోర్టు స్టే విధించింది. యూపి, త్రిపుర ప్రభుత్వాలు ఇటీవల జారీ చేసిన ఉత్తర్వులను కూడా సుప్రీంకోర్టు నిలిపివేసింది. యూపి ప్రభుత్వ ఉత్తర్వులను సవాలు చేస్తూ జామియత్ ఉలమా-ఇ-హింద్ దాఖలు చేసిన పిటిషన్ ను సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించింది.

ప్రధాన న్యాయమూర్తి డివై. చంద్రచూడ్, న్యాయమూర్తులు జెబి. పార్దివాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్ ను పరిగణనలోకి తీసుకుంది. నాలుగు వారాల్లో సమాధానం ఇవ్వాలని కోరుతూ కేంద్రం, అన్ని రాష్ట్రాలకు నోటీసులు జారీ చేసింది.

తదుపరి నోటీసు వచ్చే వరకు రాష్ట్రాలు జారీ చేసే ఉత్తర్వులు నిలిపివేయాలని కోర్టు ఆదేశించింది. యూపి , త్రిపుర సహా ఇతర రాష్ట్రాలను పిటిషన్ లో ప్రతివాదులుగా చేర్చడానికి జామియత్ ఉలమా-ఇ-హింద్ కు కోర్టు అనుమతిని ఇచ్చింది.

అన్నిరంగాల్లో అనుబంధం అవసరం.. ఆసీస్ పార్లమెంట్లో ఎంపీ శబరి సందడి



అమరావతి, అక్టోబర్ 21:మనవాళి మనుగడకు, శాస్త్రీయ సాంకేతిక శక్తి, నైపుణ్యాన్ని జోడించినప్పుడే భారత్, ఆస్ట్రేలియా భవిష్యత్ ప్రయోజనకరమని నంద్యాల ఎంపీ, భారత లోక్ సభలో టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బైరెడ్డి శబరి అన్నారు.

ఆస్ట్రేలియా మెలబోర్న్ విక్టోరియన్ పార్లమెంట్ లో నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి తన అద్భుత ప్రసంగంతో ఆస్ట్రేలియా పార్లమెంట్ ను ఆకట్టుకున్నారు. భారతీయుల మానవత్వం, సేవా గుణాన్ని విశదీకరించారు. అగ్ర రాజ్యాలకు ధీటుగా భారత్ ఆర్థికంగా ఎదుగుదల, ప్రపంచ దేశాలతో భారతదేశం స్నేహం తీరును శబరి వివరించారు.

ఆస్ట్రేలియా -భారతదేశం మధ్య ఎగుమతులు, దిగుమతుల బలోపేతం, భారత్ తో - ఆస్ట్రేలియా బంధం బలోపేతం కోసం ఇరుదేశాలు ముందుండాలని కోరారు. ఆస్ట్రేలియాలోని భారత సంతతికి చెందిన వైద్యులను ప్రోత్సహించేందుకు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. తాను ఇంటర్వెన్షన్ రేడియాలాజిస్ట్ డాక్టర్ అని, నంద్యాల ఎంపీ, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హోదాలో తనను ఆస్ట్రేలియా మెల్ బోర్న్ విక్టోరియన్ పార్లమెంట్ ఉభయ సభ్యులనుద్దేసించి ప్రసంగించేందుకు అవకాశం కల్పించిన ఆస్ట్రేలియా ప్రధానమంత్రి ఆంథోల్ ఆల్బీనిస్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. భారతదేశ ప్రతినిధిగా ఇక్కడకు పంపిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, ఈ మంచి అవకాశం కల్పించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

తిరుపతిలో ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినం

-అమరులైన పోలీసులకు ఘనంగా నివాళులు అర్పించిన ఎస్పీ సుబ్బరాయుడు
-ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ వెంకటేశ్వర్
-జిల్లాలో అమరులైన 8 మంది పోలీసుల కుటుంబ సభ్యులకు సన్మానం

తిరుపతి, అక్టోబర్ 21: పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అన్నారు ఎస్పీ సుబ్బరాయుడు. తిరుపతి పోలీస్ పరేడ్ మైదానంలో సోమవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పోలీస్ అమరవీరుల త్యాగాన్ని స్మరించుకుంటూ ఎస్పీ సుబ్బరాయుడు, కలెక్టర్ వెంకటేశ్వర్ ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ? విధినిర్వహణలో ప్రాణత్యాగాలు చేసిన వారిని స్మరించుకోవడం మనందరి కర్తవ్యం అన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా విధి నిర్వహణలో పోలీసులు దేశంలో 21-10-2023 నుంచి 20-10-2024 నాటికి 216 మంది, మన జిల్లాలో విధి నిర్వహణలో 08 మంది పోలీసు సిబ్బంది అశువులు బాశారన్నారు. జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న పోలీసుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. విధుల నిర్వహణలో ఎన్నో కష్ట నష్టాలు ఎదురైనా వాటిని ఎదుర్కొని సేవ చేస్తున్న పోలీస్ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ముఖ్య అతిథి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ? ప్రపంచమంతటా నిద్రలో ఉంటే పోలీసులు మేల్కొని శాంతి భద్రతల పరిరక్షణ నిమిత్తం ఎండా, వాన, పగలు, రాత్రి అని తేడా లేకుండా పనిచేస్తున్నారని కొనియాడారు. కుటుంబంతో జరుపుకునే పండుగకు కూడా అందుబాటులో లేకుండా.. ప్రజల కోసం జీవించి ప్రాణాలను ఫణంగా పెట్టి మరణిస్తున్న పోలీసుల త్యాగాన్ని గుర్తించి, మనం ప్రతి ఏటా అక్టోబర్ 21న పోలీసుల అమరవీరుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. అనంతరం అదనపు ఎస్పీ వెంకట్రావు దేశవ్యాప్తంగా అమరులైన 216 మంది పోలీసుల పేర్లను చదివి వినిపించారు. అమర వీరుల స్థూపం వద్ద పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు.

అనంతరం జిల్లాలో అమరులైన పోలీసు అధికారులు, సిబ్బంది ఎస్సై రెడ్డి నాయక్, ఏఎస్ఐ యువరాజులు నాయుడు, హెడ్ కానిస్టేబుళ్లు చలపతిరాజు, ఇలియాస్, శ్రీధర్ బాబు, నాగరాజ, కానిస్టేబుళ్లు విద్యా సాగర్, అనిల్ కుమార్ వారి కుటుంబ సభ్యులను కలెక్టర్, ఎస్పీ పరామర్శించి, ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా అమరవీరుల కుటుంబాలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని ఎస్పీ సుబ్బరాయుడు భరోసానిచ్చారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవి మనోహర చారి, తిరుమల ఏఎస్ పిరామకృష్ణ, సాయుధ దళం ఏఎస్పీ శ్రీనివాసరావు, డీఎస్పీలు గిరిధర, వెంకటనారాయణ, ప్రసాద్, రామక్రిష్ణాచారి, రవీంద్రారెడ్డి, రమణయ్య, చిరంజీవి, జిల్లాలోని సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, పదవి పాల్గొని అమర వీరుల స్థూపం వద్ద విరమణ పొందిన పోలీసు అధికారులు నివాళులు అర్పించారు.

విద్యుత్ ఛార్జీల పెంపు వద్దు - విద్యుత్ నియంత్రణ మండలికి బిఆర్ఎస్ వినతి

-కెటిఆర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ బృందం మండలి సభ్యులతో భేటి
-పెంపు ప్రతిపాదనను విరమించుకోవాలని కోరుతూ లేఖ



హైదరాబాద్, అక్టోబర్ 21:విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనలను తిరస్కరించాలని కోరుతూ విద్యుత్ నియంత్రణ మండలికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, పాడి కౌశిక్ రెడ్డి, కోవా లక్ష్మి, డాక్టర్ సంజయ్, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, గ్యాదరి కిశోర్‌తో పాటు పలువురు నాయకులు నేడు విద్యుత్ నియంత్రణ మండలి కార్యాలయానికి వెళ్లి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు.

విద్యుత్ పంపిణీ సంస్థలు తమ లోటు రూ. 1200 కోట్లు పూడ్చుకోవడానికి కరెంట్ ఛార్జీలు పెంచాలంటూ గతంలో ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. ఇళ్లకు 300 యూనిట్లు దాటితే స్థిరఛార్జీ కిలోవాట్‌కు రూ. 40 పెంచాలంటూ.. అలాగే పరిశ్రమలకు అన్ని ఒకే కేటగిరీ కింద బిల్లు ఇవ్వడానికి ప్రతిపాదించాయి. ప్రభుత్వం గృహజ్యోతి కింద 200 యూనిట్లు ఫ్రీగా ఇస్తుండటం.. 299 యూనిట్ల లోపు ఎలాంటి పెంపు లేకపోవడంతో.. 300 యూనిట్లు దాటి వాడే వారికి భారీగా కరెంట్ బిల్లులు పెరగనున్నాయి. అయితే ఈ పెంపును వ్యతిరేకిస్తున్న బిఆర్ ఎస్ పార్టీ నేడు లిఖితపూర్వకంగా తన అభ్యంతరాలను మండలికి అందజేసింది.

బేగంపేట పరీక్షా కేంద్రంలో గోడ దూకిన అభ్యర్థి- కేసు నమోదు

హైదరాబాద్, అక్టోబర్ 21: గ్రూప్ 1 మెయిన్ పరీక్షలు మధ్యాహ్నం 2 గంటలకు పరీక్ష ప్రారంభమవ్వగా అభ్యర్థుల్ని 1.30 గంటల వరకే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు.

ఒక్క నిమిషం లేటుగా వచ్చిన అభ్యర్థుల్ని గేటు బయటే ఆపివేయడంతో అభ్యర్థులు కన్నీటి పర్యంతమయ్యారు. చాలా కష్టపడి చదివాం సర్.. ప్లీజ్ గేట్లు తీయండి అని అభ్యర్థులు రోధిస్తున్న వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. బేగంపేటలో పరీక్షకు ఆలస్యంగా వచ్చిన అభ్యర్థిని లోపలికి అనుమతించకపోవడంతో గోడదూకగా.. పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేశారు పోలీసులు

ప్రపంచ తెలుగు రచయితల సంఘం

కార్యాలయం చిరునామా: ప్రపంచ తెలుగు రచయితల సంఘం, సత్నాం టవర్స్, బకింగ్ హెూంపేట పోస్టాఫీస్ ఎదురు, గవర్నర్‌పేటవిజయవాడ-520 002.

"ఆలపిస్తాం తీయగా" యువగళ సమ్మేళనం
ప్రపంచ తెలుగు రచ

అమరవీరులను స్ఫూర్తిగా తీసుకోవాలి- రామగుండం సీపీ శ్రీనివాస్

కరీంనగర్,అక్టోబర్ 21: పోలీస్ అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం రామగుండం కమిషనరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంచిర్యాల కలెక్టర్ దీపక్, పెద్దపల్లి డీసీపీ చేతనలతో కలిసి వివిధ సంఘటనలో ఉగ్రవాదులచే, అసాంఘీక శక్తులచే పోరాడి అశువులు బాసిన అమరవీరుల పేర్లను స్మరించుకుంటూ వారి జ్ఞాపకార్థం వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీసు అమరవీరుల దినోత్సవం నిర్వహించుకోవడం వెనుక సైనికుల వీరోచిత పోరాటం మహోన్నత చరిత్ర దాగుందన్నారు. 1959 అక్టోబరు 21న భారత్- చైనా సరిహద్దున సియాచిన్ ప్రాంతంలోని భూ భాగాన్ని ఆక్రమించేందుకు చైనా రక్షణ బలగాలు యత్నించాయన్నారు. ఆ సమయంలో డీఎస్పీ కరమ్ సింగ్ ఆధ్వర్యంలో విపరీతమైన చలిలో 10మంది సీఆర్పీఎఫ్ జవాన్లు అక్కడ విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. అక్సాయ్ చిన్ ప్రాంతంలోని హాట్ స్ప్రింగ్ వద్ద జరిగిన పోరాటంలో పది మంది సీఆర్పీఎఫ్ జవాన్లు అమరులయ్యారు. భారతదేశ రక్షణ కోసం చివరి రక్తపు బొట్టు వరకు పోరాడి, దేశం కోసం ప్రాణాలు వదిలిన తొలి సందర్భమన్నారు. ఇందుకు గాను అన్ని రాష్ట్రాల పోలీసు ఉన్నతాధికారులు 1960 జనవరి 9న సమావేశమయ్యారు. అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటించాలని తీర్మానించారన్నారు.పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేమని, వ్యవస్థ సాఫీగా నడవడంలో పోలీసులది కీలకపాత్ర అన్నారు. మావోయిస్టులతో, అసాంఘీక శక్తులతో జరిగే పోరులో అమరులైన పోలీసుల త్యాగాలు అజరామరమని, శాంతిభద్రతల పరిరక్షణలో సంఘవిద్రోహక శక్తులకు వ్యతిరేకంగా పోరాడి తమ ప్రాణాలను ఫణంగా పెట్టారన్నారు. త్యాగమూర్తుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు వారి సమస్యలను సాధ్యమైనంత తొందరగా పరిష్కరిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ రమేష్, పెద్దపెల్లి ఏసీపీ కృష్ణ, మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, రామగుండం ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి, ఏసీపీ ఏఆర్ ప్రతాప్, సుందర్ రావు, సీఐలు, ఇన్స్పెక్టర్స్, సబ్ఇన్స్పెక్టర్స్, రిజర్వ్ ఇన్స్పెక్టర్స్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం, ఏఓ అశోక్ కుమార్, ఏఆర్, సివిల్, వివిధ వింగ్స్, సీపీఓ సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

ఉడాన్ ఎనిమిదో వార్షికోత్సవం: ప్రశంసించిన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ, అక్టోబర్ 21:భారతదేశంలో పౌర విమాన యాన రంగంలో విప్లవాత్మక మార్పులకు కారణమైన 'ఉడాన్' (ఉ దే దేశ్ కే ఆమ్ నాగరిక్) పథకం ఎనిమిదో వార్షికోత్సవం ఈ రోజు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ సందర్భంగా 'ఉడాన్' పథకాన్ని ప్రశంసించారు.

ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమం ప్రధాన విజయాలను శ్రీ నరేంద్ర మోదీ ప్రముఖంగా ప్రస్తావించారు.

సామాజిక, ప్రసార మాధ్యమ వేదిక 'ఎక్స్' లో ప్రధాన మంత్రి ఈ కింది విధంగా ఒక సందేశాన్ని రాశారు :

"మనం ఈ రోజున #8Years OfUDAN ను జరుపుకొంటున్నాం. ఈ కార్యక్రమం భారతదేశంలో విమానయాన రంగం రూపురేఖలను మార్చివేసింది. విమానాశ్రయాల సంఖ్యను పెంచడం మొదలు, మరిన్ని విమానయాన మార్గాలను అందుబాటులోకి తీసుకు రావడం వరకు పరిశీలిస్తే- కోట్లాది మంది ప్రజలకు విమానయానాన్ని అందుబాటులోకి తెచ్చింది.

వ్యాపారాన్నీ, వాణిజ్యాన్నీ పెంపొందింప చేయడంలో ప్రభావాన్ని చూపడంతోపాటు, ప్రాంతీయ వృద్ధికి ఊతంగా కూడా నిలిచింది. రాబోయే కాలంలో- విమానయాన రంగాన్ని మరింత పటిష్ట పరుస్తామనీ, ప్రజలకు మెరుగైన అనుసంధానాన్నీ, సౌకర్యాల్నీ కల్పించేందుకు కృషి చేస్తాం".

పోలీసు అమరవీరుల త్యాగం మరువలేనిది.. కరీంనగర్ సీపీ

కరీంనగర్,అక్టోబర్ 21:పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలోని పోలీసు అమరవీరుల స్థూపం వద్ద సోమవారం ఫ్లాగ్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి హాజరయ్యారు. అమరవీరుల విగ్రహానికి కరీంనగర్ సాయుధ బలగాలు గౌరవ వందనం సమర్పించాయి. అనంతరం దేశవ్యాప్తంగా అమరులైన పోలీసులను స్మరించుకున్నారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ తో పాటు ఇతర పోలీసు అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులు పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు సమర్పించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైనవారంతా పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ రెండు నిమిషాల మౌనం పాటించారు.

ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి మీడియాతో మాట్లాడుతూ? పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా దేశ రక్షణ కోసం, సమాజంలో శాంతి భద్రతలు కాపాడటంలో భాగంగా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసులను ఫ్లాగ్ డే సందర్భంగా స్మరించుకుని నివాళులర్పించామన్నారు. దేశవ్యాప్తంగా 200 మందికి పైగా పారా మిలిటరీ, రాష్ట్ర పోలీసులు అమరులయ్యారన్నారు.

వారి త్యాగాలు ఎప్పటికీ వృధా కావన్నారు. అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలు ప్రశాంతంగా ఉండేలా, శాంతి భద్రతలు కాపాడే విధంగా విధులు నిర్వహిస్తామన్నారు. అమరుల కుటుంబ సభ్యులతో పోలీస్ కమిషనర్ మాట్లాడి వారి సేవలను కొనియాడారు. వారికి గల సమస్యలను తెలుసుకున్నారు. ఆ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ కు నౌకాదళాధిపతి అడ్మిరల్ దినేష్ కే త్రిపాఠి అధికారిక పర్యటన

న్యూఢిల్లీ, అక్టోబర్ 21:ఈ నెల 21-24 తేదీల మధ్య, నౌకాదళాధిపతి అడ్మిరల్ దినేష్ కే త్రిపాఠి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లో అధికారికంగా పర్యటిస్తున్నారు. అన్ని రంగాల్లో పెరుగుతున్న సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం దృష్ట్యా, రక్షణ రంగంలో కూడా సహకారాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు. భారత్ యూఏఈ (యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్) ల మధ్య నౌకా వాణిజ్యాన్ని బలోపేతం చేయడంతోపాటు నావికా దళాల మధ్య సహకారానికి గల అవకాశాలను ఈ పర్యటన సందర్భంగా పరిశీలిస్తారు.

యూఏఈ నౌకాదళ కమాండర్ రియర్ అడ్మిరల్ పైలట్ సయీద్ బిన్ హమ్దాన్ అల్ నహ్యాన్, ఆ దేశ ప్రభుత్వ ఉన్నతాధికారులతో అడ్మిరల్ త్రిపాఠి చర్చల్లో పాల్గొంటారు. యూఏఈ జాతీయ రక్షణ సంస్థను సందర్శించి, విద్యార్థి నాయకులతో సంభాషిస్తారు. పర్యటనలో భాగంగా భారత్- యూఏఈ నౌకాదళ మూడో సంచిత సంయుక్త విన్యాసాల కార్యక్రమానికి హాజరవుతారు.

భారత్-యూఏఈ సంయుక్తంగా చేపడుతున్న ముఖ్య కార్యక్రమాల్లో పోర్టు కలయికలు, సంయుక్త విన్యాసాలూ, పరస్పర పర్యటనలూ, ఇరు దళాల సిబ్బంది మధ్య చర్చలూ, సంయుక్త రక్షణ సహకార కమిటీ- జేడీసీసీ భాగంగా ఉన్నాయి.

మోసం చేసే ప్రైవేటు వ్యాపారులపై చర్యలు

-మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు హెచ్చరిక

ఖమ్మం అక్టోబర్ 21 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ఏజెన్సీ):: రైతులకు ఇబ్బంది లేకుంగా రెవెన్యూ మార్కెటింగ్ అధికారులే చూడాలని, పత్తి రైతులను మోసం చేసే ప్రైవేటు వ్యాపారులపై చర్యలు తప్పవని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు హెచ్చరించారు. గుర్రాలపాడులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. తెలంగాణ వ్యాప్తంగా 40 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేశారని తెలియజేశారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఈ సారి పత్తి దిగుబడి తగ్గిందని, ఖమ్మం జిల్లాలో 17 లక్షల క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అంచనా వేశామన్నారు. ఖమ్మం జిల్లాల్లో తొమ్మిది సిసిఐ కొనుగోలు కేంద్రాలు ద్వారా పత్తి కొనుగోలు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. రైతులు సంప్రదాయ పంటలు నుంచి ఉద్యాన పంటల వైపు మళ్లాలన్నారు. పత్తి, మిర్చి స్థానంలో పామాయిల్ సాగు చేస్తే అధిక లాభం వస్తుందని, రైతులకు గిట్టుబాటు ధర అందించాలనేదే తమ ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు.రైతులు నాణ్యమైన పత్తి తెచ్చి గరిష్ట ధర పొందాలని మంత్రి కొండా సురేఖ సూచించారు. ఎనుమాముల మార్కెట్‌లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. ఎనుమాముల మార్కెట్‌కు వచ్చిన ప్రతి పత్తి బస్తాను కొనుగోలు చేస్తామని సురేఖ స్పష్టం చేశారు. ఎనుమాముల మార్కెట్‌కు తెల్ల బంగారం పోటెత్తింది. వరంగల్ ఎనుమాముల మార్కెట్‌లో క్వింటాల్ పతి ధర రూ. 7521గా ఉంది.

బొగ్గు మంత్రిత్వశాఖ కార్యదర్శిగా 1993 బ్యాచ్ (ఏజీఎంయూటీ) క్యాడర్ అధికారి, బాధ్యతలు స్వీకరించిన విక్రమ్ దేవ్ దత్

న్యూఢిల్లీ, అక్టోబర్ 21:బొగ్గు శాఖ కార్యదర్శిగా శ్రీ విక్రమ్ దేవ్ దత్ ఈ రోజు పదవి బాధ్యతలను స్వీకరించారు. ఈయన ఐఏఎస్ లో 1993 బ్యాచ్ అరుణాచల్ ప్రదేశ్-గోవా-మిజోరమ్, కేంద్రపాలిత ప్రాంతం (ఏజీఎమ్ యూటీ) డ్రేణికి చెందిన అధికారుల్లో ఒకరు. శ్రీ విక్రమ్ దేవ్ దత్ ఇంతకు ముందు పౌరవిమానయాన శాఖ డైరెక్టరేట్ లో.. (డీజీసీఏ)లో డైరెక్టర్ జనరల్ గా సేవలను అందించారు.

ఇప్పటి వరకు బొగ్గు శాఖ కార్యదర్శిగా ఉంటూ బొగ్గు మంత్రిత్వ శాఖ అదనపు చార్జిని నిర్వహిస్తూ ఉన్న శ్రీ వి.ఎల్. కాంతారావు స్థానంలో శ్రీ విక్రమ్ దేవ్ దత్ బొగ్గు శాఖ కార్యదర్శి పదవి బాధ్యతలను చేపట్టారు. శ్రీ వి.ఎల్. కాంతారావు కంటే ముందు, శ్రీ అమృత్ లాల్ మీనా బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా పని చేశారు.

తెలంగాణ కథకులకు సాహిత్య అభిమానులకు విజ్ఞప్తి

బి.ఎస్. రాములుగారు విశాల సాహిత్య అకాడమి తరపున 1998లో 'ఆధునిక కథా సరిత్సాగరం కరీంనగర్ జిల్లా కథలు' మొదటి సంపుటి వెలువరించారు. ఆ స్ఫూర్తితో అనేక జిల్లాల కథా సంకలనాలు వెలువడ్డాయి. వెలువడుతున్నాయి. కరీంనగర్ జిల్లా కథలు 4 సంపుటాలు వెలువడ్డాయి. 2003లో 'భారతీయ సాహిత్యం తెలుగు కథలు' పేరిట అత్యున్నత ప్రమాణాలతో రెగ్జిన్ బైండ్‌తో 18 ఉత్తమ కథలతో మరో సంకలనం వెలువరించడం జరిగింది.

"బి ఎస్ రాములు విశాల సాహితి కథా పురస్కార గ్రహీతల కథలతో సంకలనం

విశాల సాహిత్య అకాడమి వివిధ అంశాల గురించిన 195కి పైగా పుస్తకాలతో పాటు, 30కి పైగా కథా సంకలనాలు వెలువరించారు. 1998 నుంచి ఇటీవలి వరకు ప్రతియేటా 'బి ఎస్ రాములు విశాల సాహితీ కథా పురస్కారాలు' ఎంపిక చేసి రచయితలకు బహూకరిస్తూ వస్తున్నారు. ఇటీవలే తన 75వ పుట్టిన రోజు వేడుకను రోజంతా జరిగిన వినూత్న సాహితీ సదస్సు నిర్వహించిన బి ఎస్ రాములు గారు ఇప్పుడు 'బి ఎస్ రాములు విశాల సాహితీ కథా పురస్కార గ్రహీతల కథలు'తో పాటు, మరో 40 కథలు కలిపి 75 కథలతో ఒక తెలంగాణా కథా సంకలనం తీసుకు రావాలని నిర్ణయించారు. ఇవి పావు శతాబ్దం తెలంగాణ కథలకు ప్రతినిధి కథలుగా ఉండాలి.

పావు శతాబ్దపు తెలంగాణ కథల సంకలనం

ఇలా తెలంగాణా జన జీవితాన్ని చక్కగా ప్రతిబింబించే, తెలంగాణా కథకుల కథన నైపుణ్యానికి ప్రతినిధిగా నిలువగలిగే కథలు వేయాలన్నది ప్రచురణ కర్తల సంకల్పం. ఈ సంకలనంలో ప్రచురణకోసం, విశాల సాహితీ కథా పురస్కారం పొందిన తెలంగాణా రచయితలు, తాము 2000 - 24 మధ్య రాసిన కథలనుండి ఎంపిక చేయాలని లక్ష్యం. ప్రముఖ సంకలనాల్లో ఇదివరకే వచ్చిన కథలు కాకుండా తమ మిగతా ఉత్తమమైన కథలు సూచించగలరని మనవి. ఒక రచయితది ఒక కథ మాత్రమె తీసుకోవడం జరుగుతుంది. ఈ సంకలనం 2000-24 పాతికేళ్ల తెలంగాణ కథల సంకలనాలు మరిన్ని రావడానికి స్ఫూర్తి నిచ్చే విధంగా ఉండాలని ఆశయం. విశాల సాహితి అవార్డ్ పొందని ఇటీవలి యువ కథకుల కథలు కూడా కొన్ని ఎంపిక చేద్దాం.

సాహిత్య అభిమానులకు ప్రత్యేక కానుక

గత 25 ఏండ్లల్ల ఆయా తెలంగాణ రచయితలవి ఉత్తమోత్తమ కథగా మీరు ఏమి ఎన్నిక చేస్తారో చెప్పండి. ఆ కథ సంకలనంకు ఎంపికైతే ఆ సంకలనం మీకు బహుమతిగా ఆ రచయిత చేతులు మీదుగా అందుతుంది.

వాసిరెడ్డి నవీన్, సంగిశెట్టి శ్రీనివాస్, విశాలాంధ్ర, జ్వలిత, కొండపల్లి నిహారిణి, జూకంటి జగన్నాథం, తదితరులు వేసిన కథల సంకనాల్లో, జిల్లా కథా సంకలనాల్లో, వేసిన కథలు వద్దు. ఏ సంకలనంలో చేరని ఉత్తమ కథలు సూచించండి. ఇది వరకే సంకలనాల్లో చేరిన కథలెందుకు? శ్రమ దండగ! ఆయా రచయితలవైనా వేరే ఉత్తమోత్తమ కథలు వేద్దాం!!

యేటా కనీసం 25 మంచి కథలు లెక్కేసుకున్నా గత 25 యేళ్ళలో 625 కథలు మంచి కథలుగా, ఉత్తమ కథలుగా తెలంగాణా నుండి వెలువడ్డాయి. ఇలా వాటన్నిటిని ఒక్కచోట ఒకే సంకలనంలో తీసుకువచ్చే కృషి సాహిత్య సంస్థలు, తెలుగు విశ్వవిద్యాలయం, తెలంగాణ సాహిత్య అకాడమి, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ పూనుకోవాలి. ఈ లోపు విశాల సాహిత్య అకాడమి అందుకు ఒక ప్రయత్నం ప్రారంభించింది.

తెలంగాణ కథకులకు ముఖ్య గమనిక:

బి ఎస్ రాములు విశాల సాహితి పురస్కారం పొందిన కథకుల ఉత్తమ కథలతో పాటు మరికొన్ని కథలు ఎంపిక చేసి 75 ఉత్తమ కథలతో 25 ఏండ్ల తెలంగాణ ఉత్తమ ప్రాతినిధ్య కథల సంకలనం తేవడం ప్రచురణకర్తల లక్ష్యం.

1. ఇందుకు పంపే కథలు రచయిత ఎందుకు 25 ఏళ్లలో తాను రాసిన ఉత్తమ కథల్లో ఒకటి అని భావిస్తున్నారో కొద్ది వాక్యాలు రాయాలి.
2. గత 25 ఏండ్లలో తాను చదివిన కథల్లో పది ఉత్తమ కథలు పేర్కొని అవి ఎందుకు నచ్చాయి వాటి విశిష్టత సంక్షిప్తంగా పేర్కొనాలి.
3. రచయిత తన పరిచయం, తమ రచనలు సంక్షిప్త బయోడేటా, చిరునామా, ఫోన్ నంబర్, చక్కని లేటెస్టు ఫోటో పంపాలి.
4. నేటి తెలంగాణ కథలు ఎలా ఉంటున్నాయి. ఎలా వస్తున్నాయి, ఎలా రావాలి అని అభిప్రాయం రాయాలి.
5.తెలంగాణ కథల్లో తెలంగాణ భాషే రాస్తున్నామా? రాయలేక పోతున్నామా? కారణాలు, సాధ్యాలు అభిప్రాయాలు రాయాలి.
6.పాఠ్య పుస్తకాలలో తెలంగాణ భాష, తెలంగాణ కథలు నవలలు, ఎంతమేరకు న్నాయి అభిప్రాయం రాయాలి.
7.ఇవన్ని "భారతీయ సాహిత్యం తెలుగు కథలు" పేరుతో విశాల సాహితి 2003 లో ప్రచురించిన సంకలనం సేకరించి ప్రచురించిన విధానమే తప్ప కొత్త ప్రయత్నం కాదు.
8.ఇలా ఈ కథల సంకలనం పావు శతాబ్దం కథల సమీక్ష మూల్యాంకనం చేస్తూ వెలువడుతుంది. సమకాలీన కథకులకు అది మార్గదర్శకంగా ఒక అవగాహన అందిస్తుంది. తెలంగాణ కథ ఎదగడానికి ఉపయోగపడుతుంది. కథలను సూచించేవారు ఆయా రచయితలు, సాహిత్య అభిమానులు ఆ కథలను ప్రచురించిన పత్రిక, పుస్తకం పేరుతోపాటు సంవత్సరం పేర్కొంటూ యూనికోడ్ ఫాంట్‌లోగాని, అను ఫాంట్ ప్రియాంకలో గాని, 15 పాయింట్ అక్షరాలతో ఓపెన్ ఫైల్, పిడిఎఫ్ ఫైల్ పంపాల్సి ఉంటుంది. అలా పంపలేని వాటిని పరిశీలించడం కష్టం.

పై వివరాలతో పాటు 25 ఏండ్ల తెలంగాణ కథలను 2024 అక్టోబర్ నెలాఖరులోగా పంపగలరు. -సంపాదక వర్గం.

విశాల సాహిత్య అకాడమి

వివరాలకు: 8331966987, 9701227207, 948855366, 9490682457, 9505504276, 9949424726, 6305166968. bsramulu@gmail.com

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడిగా టి.మురళీధర్ స్వామి

-హర్షం వ్యక్తం చేసిన ధార్మిక చాత్తాద శ్రీ వైష్ణవ సమైఖ్యవేదిక
-చాత్తాద శ్రీవైష్ణవుల అభ్యున్నతికి కృషి - ధార్మిక చాత్తాద శ్రీ వైష్ణవ సమైఖ్య వేదిక

హైదరాబాద్ అక్టోబర్ 21 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ఏజెన్సీ):జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడిగా టి.మురళీధర్ స్వామిని నియమించడంపట్ల ధార్మిక చాత్తాద శ్రీ వైష్ణవ సమైఖ్య వేదిక హర్షం వ్యక్తం చేసింది. మానుకోటకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు మురళీధర్ స్వామిని నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్యకు ధార్మిక చాత్తాద శ్రీవైష్ణవ సమైఖ్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు తోమాల కొండస్వామి, ప్రధాన కార్యదర్శి తిరునగరి వెంకటరమణ, ఉపాధ్యక్షులు తిరుకోవెల కేశవకుమార్, కోశాధికారి తోమాల వేణు, సాంప్రదాయ కార్యదర్శి లక్ష్మి నర్సయ్య, మహిళా కార్యదర్శి ధర్మపురి విజయ, సభ్యులు రాంగోపాల్, సాలగ్రామ గిరిలు కృతజ్ఞతలు తెలిపారు. కీలకమైన కులగణన చేపట్టే సమయంలో మురళీధర్ స్వామికి ఈ పదవి రావడం ఎంతో అభినందనీయమని సమైఖ్యవేదిక ప్రతినిధులు తెలిపారు. మురళీధర్ స్వామి జాతీయ స్థాయిలో బీసీల ఐక్యతకు కృషిచేస్తారని తెలిపారు. వారి పోరాటానికి, బీసీల అభ్యున్నతికి ధార్మిక చాత్తాద శ్రీవైష్ణవ సమైఖ్య వేదిక అండగా ఉంటుందని సమైఖ్యవేదిక అధ్యక్షులు తోమాల కొండ స్వామి వెల్లడించారు. 36 ఏళ్లుగా ఉపాధ్యాయవృత్తిలో రాణిస్తూ ఎందరో విద్యార్థుల భవిష్యత్తులను తీర్చిదిద్దారని, అదే విధంగా పీఆర్టీయూ సంఘంలో పలు పదవులు నిర్వర్తించిన అనుభవం బీసీ సంక్షేమ సంఘానికి ఉపయోగపడుతుందని తెలిపారు. మురళీధర్ స్వామి నియామకం పట్ల సమైఖ్య వేదిక ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేశారు. వారు నిర్వర్తించే పనిలో సమైఖ్యవేదిక ప్రతినిధులు,కార్యకర్తలు సైతం భాగస్వాములమువుతామని ప్రకటించారు. ఈ సందర్భంగా మురళీధర్ స్వామిని ధార్మిక చాత్తాద శ్రీవైష్ణవ సమైఖ్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు తోమాల కొండస్వామి, ప్రధాన కార్యదర్శి తిరునగరి వెంకటరమణ, ఉపాధ్యక్షులు తిరుకోవెల కేశవకుమార్, కోశాధికారి తోమాల వేణులు అభినందించారు. త్వరలోనే మురళీధర్ స్వామిని కలిసి చాత్తాద శ్రీవైష్ణవుల అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు.

ఖమ్మం లో వరద బాధితులకు ఆర్థిక సహాయం

ఖమ్మం అక్టోబర్ 21 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ఏజెన్సీ);ఖమ్మం పట్టణ/జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం సహకారంతో గ్లోబల్ విశ్వకర్మ ఎన్నారై అసోసియేషన్ (అమెరికా) ఖమ్మం గాంధీ చౌక్ బ్రహ్మంగారి గుడి నమీపంలో ఉన్న సంఘ కార్యాలయంలో ఆదివారం ఉదయం నిర్వహించిన సేవా కార్యక్రమంలో వరదల్లో తీవ్రంగా నష్టపోయిన 70 మంది బాధితులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున నగదు పంపిణీ చేశారు.

గ్లోబల్ విశ్వకర్మ ఎన్ఆర్ఐ అసోసియేషన్ ఈ కార్యక్రమాన్ని విశ్వకర్మ ఆంధ్ర, తెలంగాణ సేవా సంస్థల సమాఖ్య (వత్స) సభ్య సంస్థలైన వెన్సో ట్రస్ట్, విశ్వంలో విలీనం సేవా ట్రస్ట్, విశ్వకర్మ ఫౌండేషన్ అండ్ సేవా ట్రస్ట్, శ్రీనివాసా నిలయం చారిటీస్ మద్దతుతో నిర్వహించారు.

కార్యక్ర మంలో ఖమ్మం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు అద్దంకి నాగేశ్వరరావు , పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గౌరోజు వసంత బాబు, విశ్వంలో విలీనం వ్యవస్థాపక అధ్యక్షులు పెంటా శ్రీనివాస చారి, వెన్సో ట్రస్ట్ కార్యదర్శి డాక్టర్ బంగారు శ్రీనివాస్, విశ్వకర్మ ఫౌండేషన్ అండ్ సేవా ట్రస్ట్ కమిటీ సభ్యులు వింజరపు గోవిందరావు, శ్రీనివాస నిలయం చారిటీస్ అధ్యక్షులు కటకం శ్రీనివాసాచారి, సిద్ధాంతి రామదుగు నరసింహాచార్యులు, తదితర ప్రభృతులు పాల్గొన్నారు.

చంద్రబాబు అసమర్థత వల్లే రాష్ట్రము లో అఘాయిత్యాలు

- మాజీ మంత్రి, వైఎస్ఆర్‌సిపి నేతల రోజా

అమరావతి అక్టోబర్ 21 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలీస్ వ్యవస్థను కక్షసాధింపు చర్యలకు వాడుతున్నారని మాజీ మంత్రి, వైఎస్ఆర్‌సిపి నేతల రోజా మండిపడ్డారు. తాడేపల్లిలోని వైఎస్ఆర్‌సిపి కేంద్ర కార్యాలయం నుంచి రోజా మీడియాతో మాట్లాడారు. కూటమి పాలనలో మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయని, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం కనీసం భరోసా ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు అసమర్థత వల్లే అఘాయిత్యాలు జరుగుతున్నాయని, దాడులు జరుగుతుంటే హోం మంత్రి వెటకారంగా మాట్లాడటం సరికాదని రోజా హితువు పలికారు.రెడ్‌బుక్ రాజ్యాంగంతో కూటమి నేతలు భయపెడుతున్నారని వైఎస్ఆర్‌సిపి నేత టిజెఆర్ సుధాకర్ బాబు మండిపడ్డారు. ఎక్కువ కేసులు నమోదు చేయాలని పోలీసులపై కూటమి నేతలు ఒత్తిడి తీసుకొస్తున్నారని దుయ్యబట్టారు. తాడేపల్లిలోని వైఎస్ఆర్‌సిపి కేంద్ర కార్యాలయం నుంచి సుధాకర్‌బాబు మాట్లాడారు. ప్రజలకిచ్చిన హామీలను కూటమి గంగలో కలిపిందని చురకలంటించారు. శాంతిభద్రతల విషయంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టిజెఆర్ సుధాకర్ బాబు విమర్శలు గుప్పించారు. ఆంధ్రప్రదేశ్‌లో అరాచకాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎందుకు అదుపు చేయడంలేదని ప్రశ్నించారు.

పోలీసుల త్యాగం మరువలేనిది.. సీపీ అభిషేక్ మహంతి

కరీంనగర్,అక్టోబర్ 21:పోలీస్ అమరవీరుల త్యాగాలు మరవ లేనివని కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి తెలియజేశారు. సోమవారం అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా కేంద్రం పోలీస్ హెడ్ క్వార్టర్లోని పోలీస్ అమరవీరుల స్తూపం వద్ద పోలీస్ ఆర్మూర్ ఫోర్సెస్ వందన సమర్పణ చేశారు. అనంతరం జిల్లాలోని ఉన్నతాధికారులు, అధికారులు పోలీస్ అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్చాలు పెట్టి నివాళులర్పించారు.

అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి మాట్లాడుతూ పోలీసుల త్యాగం మరువలేనిదని అలనాడు వారు చేసిన త్యాగాలే ఈరోజు మనమంతా ప్రశాంత వాతావరణంలో ఉన్నామని, స్టేట్ పోలీస్ సెంట్రల్ ఫోర్సెస్ ప్రాణ త్యాగాలు ఆయన గత స్మృతులను గుర్తు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ఎలాంటి ప్రాణ త్యాగానికైనా సిద్ధమయ్యే ఏకైక డిపార్ట్మెంట్ ఏదైనా ఉందంటే అది పోలీస్ డిపార్ట్మెంట్ అన్నారు అమరులైన కుటుంబాల తో కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి మాట్లాడి వారి సేవలను కొనియాడారు.

కాకతీయ యూనివర్సిటీ ఎడ్యుకేషన్ డైరెక్టర్ రామచంద్రంకు ఘనంగా సన్మానం

వరంగల్ అక్టోబర్ 21 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ఏజెన్సీ);వరంగల్ జిల్లా, కాకతీయ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ వి.రామచంద్రం మర్యాదపూర్వకంగా కలిసి బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్, అడ్వకేట్ వైభగవంతరావు గౌడ్లు ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంలో బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీలో డిగ్రీ చదివిన మెదక్ జిల్లా, నిజాంబాద్ జిల్లా, అదిలాబాద్ జిల్లా, కరీంనగర్ జిల్లా విద్యార్థినీ, విద్యార్థులు గ్రాడ్యుయేట్స్ ఓటర్ నమోదును నవంబర్ ఆరవ తేదీ వరకు చేసుకొని గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో నద్వినియోగం చేసుకోవాలని అందరికీ పేరుపేరునా విజ్ఞప్తి చేశారు. అందుకుగాను కాకతీయ యూనివర్సిటీ వీజీ విద్యార్థులు తమ వంతు బాధ్యతగా గ్రాడ్యుయేట్స్ ఓటరు నమోదు ప్రక్రియను ఆన

రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడితే కఠినంగా అణచివేస్తాం- చంద్రబాబు

విజయవాడ , అక్టోబర్ 21: రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడితే కఠినంగా అణచివేస్తామని సిఎం చంద్ర బాబు హెచ్చరించారు. నే రాలు చేసే వారు ఎవరైనా సరే కఠినంగా శిక్షించాలని.. పోలీస్ లను ఆదేశించారు.

పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నేడు విజయ వాడలో జరిగిన కార్యాక్రమంలో పాల్గొని అమరులైన పోలీసులకు నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ , పోలీసుల సంక్షేమమే మా ప్రభుత్వం బాధ్యత అన్నారు. శాంతి భద్రతలు కాపాడటం లో రాజీలేదు. రాష్ట్ర విభజన తరువాత పోలీసుల్లో మార్పులు తీసుకొచ్చాం. ఉమ్మడి రాష్ట్రంలో నక్సలిజాన్ని ఉక్కుపాదాన్ని అణచివేశారు. పోలీసులు పాత టెక్నాలజీని వాడుకుంటే.. నేరస్తులను ఎదుర్కొలేరు. అందుకే కొత్త ఆయుదాలు సమకూరుస్తున్నాం. 14వేల సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేశామని తెలిపారు.గత ప్రభుత్వం సీసీ కెమెరాల కోసం 700 కోట్లు ఇవ్వలేకపోయింది. అవి ఇచ్చి ఉంటే.. రాష్ట్రంలో ఈ అఘాయిత్యాలు జరిగేవి కాదు అన్నారు సీఎం చంద్రబాబు. అప్పులు, వడ్డీలు చెల్లించాలి. పోలీసులందరికీ విజ ప్తి.. నేరాల తీరు మారుతుంది. టెక్నాలజీ పెరిగిన కొద్ది సైబర్ నేరాలు పెరుగుతున్నాయి. వాళ్ల కంటే మెరుగ్గా చేస్తే.. లా అండ్ ఆర్డర్ మెయింటైన్ చేయగలుగుతాం. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడేవారు చాలా మంది ఉన్నారని తెలిపారు చంద్రబాబు.

పోలీసు సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని జాతీయ పోలీసు స్మారక చిహ్నం వద్ద పోలీస్

అమరవీరులకు నివాళులు అర్పించిన కేంద్ర హోం, సహకార శాఖల మంత్రి శ్రీ అమిత్ షా

న్యూఢిల్లీ, అక్టోబర్ 21:పోలీసు సంస్మరణ దినోత్సవం సందర్భంగా కేంద్ర హోం, సహకార శాఖల మంత్రి శ్రీ అమిత్ షా ఈ రోజు న్యూఢిల్లీలోని జాతీయ పోలీసు స్మారక చిహ్నం వద్ద అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్, ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ) డైరెక్టర్ తపన్ కుమార్ డేకా, కేంద్ర సాయుధ పోలీసు దళాల (సీఏపీఎఫ్) ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు, కచ్ నుంచి కిబిథు వరకు భారత సరిహద్దులను పోలీసు దళాల జవాన్లు రక్షిస్తున్నారని కేంద్ర హోంమంత్రి తన ప్రసంగంలో పేర్కొన్నారు. పగలయినా, రాత్రయినా పండుగలు లేదా విపత్తులు ఉన్నా, తీవ్రమైన వేడి, వర్షం లేదా చలిగాలులు ఉన్నా, వారు ఎల్లప్పుడూ మనల్ని, సరిహద్దులను కాపలా కాస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

జాతీయ పోలీసు స్మారక చిహ్నం వద్ద ఉన్న ప్రధాన కట్టడం విధినిర్వహణ పట్ల మన సైనికుల అచంచలమైన నిబద్ధతకు, వారి ప్రగాఢమైన దేశభక్తికి, వారి అత్యున్నత త్యాగ నిరతికి ప్రతీక అని శ్రీ అమిత్ షా అన్నారు. 1959లో ఇదే రోజున 10 మంది సెంట్రల్ రిజర్వు పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) జవాన్లు చైనా సైన్యాన్ని ధైర్యంగా ఎదుర్కొని ప్రాణత్యాగం చేశారని గుర్తు చేశారు. శ్రీ నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత ఈ సైనికుల త్యాగానికి గుర్తుగా ఢిల్లీ నగరంలో పోలీసు స్మారక చిహ్నాన్ని నిర్మించాలని నిర్ణయించినట్లు శ్రీ అమిత్ షా గుర్తు చేశారు. ఈ పోలీసు స్మారక చిహ్నం మన యువతకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తూనే ఉంటుందని, ఈ రోజు మనం అనుభవిస్తున్న భద్రత, పురోగతి వేలాది మంది సైనికుల అత్యున్నత త్యాగం వల్లనేనన్న విషయాన్ని పౌరులకు గుర్తు చేస్తూనే ఉంటుందన్నారు. దేశ రక్షణ, భద్రత కోసం 36,468 మంది పోలీసులు ప్రాణత్యాగం చేశారని, ఇది దేశ పురోభివృద్ధికి దోహదపడిందన్నారు. గత ఏడాది కాలంలో 216 మంది పోలీసులు విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేశారని, ఈ అమర వీరులకు దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుందని అన్నారు.

దేశ భద్రత కోసం మన పోలీసు బలగాలు చేసిన ప్రాణత్యాగం సంప్రదాయంగా మారిందని కేంద్ర హోం మంత్రి అన్నారు. హిమాలయాల్లోని మంచుతో నిండిన ప్రమాదకర శిఖరాలు మొదలుకొని కచ్, బార్మర్ వంటి కఠినమైన ఎడారులు, సువిశాల మహా సముద్రాల వరకు మన సాహస సైనికులు నిర్భయంగా దేశాన్ని కాపాడుతూ, దాని భద్రతకు భరోసా కల్పించిన చరిత్ర మనకు గర్వకారణమని ఆయన అన్నారు.

జమ్మూకాశ్మీర్, వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాల్లో దశాబ్దాలుగా శాంతికి విఘాతం కలుగుతోందని, అయితే గత దశాబ్దకాలంలో మన భద్రతా దళాల అంకితభావం, సమర్థత కారణంగా శాంతిని నెలకొల్పడంలో విజయం సాధించామని శ్రీ అమిత్ షా అన్నారు. అయితే మన పోరాటం ఇంకా ముగియలేదని ఆయన అన్నారు. డ్రోన్లు, మాదకద్రవ్యాల వ్యాపారం, సైబర్ క్రైమ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ద్వారా అశాంతిని కలిగించే ప్రయత్నాలు, మతపరమైన భావోద్వేగాలను రెచ్చగొట్టే కుట్రలు, చొరబాట్లు, అక్రమ ఆయుధాల స్మగ్లింగ్, ఉగ్రవాదం వంటి నవాళ్ళను నేడు మనం ఎదుర్కొంటున్నామని అన్నారు. ఎన్ని బెదిరింపులు, సవాళ్లు ఎదురైనా అవి మన సైనికుల అచంచల సంకల్పం ముందు నిలబడలేవని శ్రీ అమిత్ షా స్పష్టం చేశారు.

2047 నాటికి పూర్తిగా అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాలన్న ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ దార్శనికతను నెరవేర్చడానికి దేశవ్యాప్తంగా ఉన్న పోలీసు సిబ్బంది కృతనిశ్చయంతో ఉన్నారని హోం మంత్రి తెలిపారు. పార్లమెంటు ఆమోదించిన మూడు కొత్త క్రిమినల్ చట్టాల అమలు ఇప్పటికే అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రారంభమైందని ఆయన పేర్కొన్నారు. ఈ చట్టాలు పూర్తిస్థాయిలో అమల్లోకి వస్తే మన క్రిమినల్ జస్టిస్ వ్యవస్థ ప్రపంచంలోనే అత్యంత ఆధునిక న్యాయ వ్యవస్థగా అవతరిస్తుందన్నారు. దేశంలో ఏ మూలన ఏ నేరం

నమోదైనా సుప్రీంకోర్టు వరకు మూడేళ్ల వ్యవధిలోనే న్యాయం జరుగుతుందని అన్నారు. న్యాయం అందించడంలో జాప్యాన్ని అధిగమించే మార్గం ఈ మూడు కొత్త చట్టాల అమలులోనే ఉందని ఆయన ఉద్ఘాటించారు.

పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం మోదీ ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని శ్రీ అమిత్ షా అన్నారు. ఆయుష్మాన్ సీఏపీఎఫ్ పథకం ద్వారా 41 లక్షలకు పైగా కార్డులు పంపిణీ చేశామని, సుమారు రూ. 1422 కోట్ల విలువైన 13 లక్షల క్లెయిములను పరిష్కరించామని తెలిపారు. మన జవాన్లు, వారి కుటుంబాలకు ఈ కార్డు ద్వారా ఎక్కడైనా ఆరోగ్య సేవలు లభిస్తాయని చెప్పారు. గృహనిర్మాణ పథకంలో కూడా వారికి కేటాయింపు నిష్పత్తిని పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. 2015లో రూ.3100 కోట్ల వ్యయంతో 13,000 ఇళ్లు, 113 బ్యారక్ ల నిర్మాణానికి మోదీ ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, వీటిలో 11,276 ఇళ్లు, 111 బ్యారక్ లు ఈ ఏడాది మార్చి నాటికి పూర్తయ్యాయని తెలిపారు. సిఎపిఎఫ్ ఇ -ఆవాస్ వెబ్ పోర్టల్ ద్వారా ఖాళీగా ఉన్న ఇళ్లను కేటాయించినట్లు తెలిపారు. ప్రధానమంత్రి స్కాలర్ షిప్ పథకం మన పోలీసు సిబ్బంది పిల్లలకు ఒక భరోసాగా రుజువైందని అన్నారు. వీటితో పాటు ఎంబీబీఎస్ లో 26 సీట్లు, బీడీఎస్ లో 3 సీట్లను సీఏపీఎఫ్ సిబ్బందిపై ఆధారపడిన కుటుంబాలకు కేటాయించారు. కేంద్ర ఎక్స్ గ్రేషియా మొత్తాన్ని ఏకమొత్తంలో పరిహారానికి పెంచడం వల్ల జవాన్ల కుటుంబాలకు ఎంతో ఉపశమనం లభిస్తుంది.

శాంతి భద్రతల పరిరక్షణ, దేశ భద్రతతో పాటు మన పోలీసు సిబ్బంది, ముఖ్యంగా సిఎపిఎఫ్ సిబ్బంది అనేక ఇతర విధులు కూడా నిర్వర్తిస్తున్నారని కేంద్ర హోం మంత్రి అన్నారు. 2019 నుంచి 2024 వరకు సిఎపిఎఫ్ సిబ్బంది సుమారు 5 కోట్ల 80 లక్షల 90 వేల మొక్కలు నాటి వాటిని సొంత బిడ్డలా చూసుకుంటున్నారన్నారు. పౌర కేంద్రీకృత కార్యాచరణ కార్యక్రమం (సివిక్ యాక్షన్ ప్రోగ్రామ్) ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను అన్ని సరిహద్దు జిల్లాల్లోని పౌరులకు చేరవేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని శ్రీ అమిత్ షా చెప్పారు. దేశం కోసం ప్రాణాలర్పించిన జవాన్ల త్యాగం వృథా కానివ్వబోమని హోంమంత్రి స్పష్టం చేశారు. ఈ సైనికుల త్యాగాల వల్ల దేశ భద్రతకు భరోసా లభిస్తుందని, 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఆవిర్భవిస్తుందని అన్నారు.

గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌పై సుప్రీం కోర్టు నిరాకరణ హర్షణీయం

- సుప్రీం కోర్టు తీర్పుపై స్పందించిన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

కరీం నగర్ అక్టోబర్ 21 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ఏజెన్సీ):గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌పై మధ్యంతర ఉత్తర్వులకు సుప్రీం నిరాకరణ హర్షణీయమని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.

గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌పై జోక్యం చేసుకోలేమి సుప్రీం స్పష్టం చేయడం శుభ పరిణామం ప్రభుత్వం తెలంగాణ యువతకు ఉన్నత ఉద్యోగాలు ఇవ్వాలన్న ప్రయత్నాలను హైకోర్టు, సుప్రీంకోర్టులు సమర్థించాయి.

ఈ సమయంలో సుప్రీంకోర్టు జోక్యం చేసుకోజాలమని ఎస్సీ స్పష్టం చేయడం గ్రూప్-1 అభ్యర్థులకు సంతోషకరం ఏలాంటి ఆలోచనలు లేకుండా పరీక్షలు రాసుకోవాలని పీసీసీ అధ్యక్షుడు సూచన 13 సంవత్సరాలు తర్వాత వచ్చిన అవకాశం ఇదిదీనిని అభ్యర్థులంతా సద్వినియోగం చేసుకోవాలి ఉన్నత ఉద్యోగాలు పొందాలి మేము మొదటి నుంచి గ్రూప్-1 అభ్యర్థులకు అండగా ఉంటున్నాం ఇదే విషయాన్ని పదే పదే చెపుతూ వస్తన్నాం జీవో -29 వల్ల రిజర్వేషన్లు అభ్యర్థులకు ఎలాంటి అన్యాయం జరగదని మరోసారి చెప్తున్నా నేను బిసి బిడ్డగా విద్యార్థులకు భరోసా ఇస్తున్న రిజర్వేషన్లకు ఎలాంటి అన్యాయం జరగదుబిజెపి, బిఆర్ఎస్ పార్టీలు వారి రాజకీయ లబ్ది కోసం గ్రూప్-1 విద్యార్థులను పావుగా వాడుకున్నాయిఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి భవిష్యత్తును బాగుచేసుకోవాలని ఆకాంక్షిస్తున్నానని పరీక్షలు రాస్తున్న అభ్యర్థులకు నా శుభాకాంక్షలు..అభినందనలు తెలిపారు.

అక్రమాలకు తావు లేకుండా ఆవాస్ లబ్ధిదారుల ఎంపిక.. పెమ్మసాని

అమరావతి, అక్టోబర్ 21:ఆవాస్ లబ్ధిదారుల ఎంపికలో అక్రమాలకు తావు లేకుండా చూడాలని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో నిర్వహిస్తున్న హౌసింగ్ పథకంలో డూప్లికేట్ లబ్ధిదారులు లేకుండా చూసేందుకు ప్రధానమంత్రి తాజాగా రూపొందించిన ఆవాస్ ఆండ్రాయిడ్ అప్లికేషన్‌పై కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సమీక్ష నిర్వహించారు.

గుంటూరులో ఐదు రాష్ట్రాలలోని అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖల సహాయ మంత్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా నమోదైన రెండు కోట్ల నూతన గృహాలకు సరైన లబ్ధిదారులను, పారదర్శకంగా ఎంపిక చేయటానికి ఈ యాప్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. దీనితోపాటు పెండింగ్‌లో ఉన్న గృహాల నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేయాలని కూడా అధికారులను ఆదేశించామని మంత్రి తెలిపారు.

ఈ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ.. రానున్న 5 సంవత్సరాలలో ప్రతి అర్హుడైన పేదవాడికి గృహాలను అందించటమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. 2014 నుండి 19 వరకు యూనిట్ కాస్ట్ రెండున్నర లక్షలు ఉండగా.. గత వైసీపీ ప్రభుత్వం దానిని 1.8 లక్షలకు తగ్గించిందని.. అందువల్ల రాష్ట్రంలో గృహ నిర్మాణం కుంటుపడిందని ఆయన ఆరోపించారు. కాలనీలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తేనే లబ్ధిదారులు గృహ నిర్మాణాలకు ముందుకు వస్తారనే ఆలోచనతో ముందుగా మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టామని కొలుసు పార్థసారథి తెలిపారు. జేజేఎం, ఎన్ఆర్ఈజీఎస్ వంటి పథకాల ద్వారా జగనన్న కాలనీలను అభివృద్ధి చేస్తామని, ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా వాటికి అప్రోచ్ రోడ్లు నిర్మిస్తామని మంత్రి తెలిపారు.

గజ్వేల్‌లో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

గజ్వేల్, అక్టోబర్ 21: సికింద్రాబాద్ లో హిందువులపై రాష్ట్ర ప్రభుత్వం చేసిన లాఠీ ఛార్జీకి నిరసనగా సోమవారం గజ్వేల్ పట్టణంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో అంబెడ్కర్ చౌరస్తా వద్ద సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ గజ్వేల్ పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ లు మాట్లాడుతూ? మతోన్మాదులకేమో రక్షణ.. హిందువులకేమో శిక్ష అని మత రాజకీయానికి మూలం కాంగ్రెస్ పార్టీ అని ఆరోపించారు.

సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయం వద్ద బీజేపీ కార్యకర్తలు, భక్తులపై పోలీసుల లాఠీఛార్జి దారుణమన్నారు. హిందువుల పట్ల విద్వేషాన్నినింపి, ముత్యాలమ్మ దేవాలయంపై దాడికి ప్రేరేపించిన సదస్సులో పాల్గొన్న వారికి ప్రత్యేక రక్షణ కల్పించి సురక్షితంగా ఊళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం దాటిస్తుందన్నారు. ఇలాంటి మతోన్మాద శక్తులు విరుచుకుపడకుండా చూడాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మాదాడి జశ్వంత్ రెడ్డి, బీజేపీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు కుడిక్యాల రాములు, బీజేపీ అసెంబ్లీ కో-కన్వీనర్ ఎల్కంటి సురేష్, బీజేపీ నాయకులు సిల్వేరు జనార్దన్, మామిళ్ళ నాగు ముదిరాజ్, బీజేపీ పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు, ఐల మహేందర్, మంద వెంకట్, పంజాల వెంకట్ గౌడ్, పట్టణ, ఉపాధ్యక్షులు నాయిని నందీప్, నరసింహా, వెంకటరెడ్డి, కిష్ట గౌడ్, వడ్డేపల్లి ప్రసాద్, బార్ అరవింద్, భీమ్ కుమార్, కొన్నే రాజశేఖర్ రెడ్డి, ఇప్ప స్వామి, బీజేవైఎం జిల్లా కోశాధికారి ఆర్కె యాదవ్, యువ, కిసాన్ ఓబీసీ మోర్చాల అధ్యక్షులు మెతుకు కర్ణాకర్, సాయి కుమార్, శాతం స్వామి, రాజు, నాయకులు, తిప్పతి నరేష్, సందరి రాజు, శివ ప్రసాద్, పాల్గొన్నారు.

కేటీఆర్ ఆశీస్సులు తీసుకున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

హైదరాబాద్, అక్టోబర్ 21:కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పుట్టిన రోజు సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఇవాళ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ బర్త్ డే సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని నగరంలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శలువా కప్పి, పూల బోకే ఇచ్చి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, కుత్బుల్లాపూర్ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

గోదావరికి వరదపోటు-చిక్కుకున్న ఇసుక కార్మికులు

కరీంనగర్,అక్టోబర్ 21: జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం వాల్గొండ గ్రామంలో ఒక్కసారిగా గోదావరికి వరద ఉధృతికి ట్రాక్టర్ లో ఇసుక నింపుతున్న కార్మికులు చిక్కుకుపోయారు. గోదావరి వరదనీరు ఎక్కువ రావడంతో లేబర్ తో కలిసి ఒడ్డుకు చేరిన డ్రైవర్ గోదావరి నదిలో ఇరుక్కుపోయిన ట్రాక్టర్ వదిలేశారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం వాల్గొండ గ్రామంలో గోదావరి నీటి ఉధృతి పెరగటంతో ఇసుక తీసుకురావటానికి వెళ్లిన వారు గోదావరిలో చిక్కుకుని ఒడ్డుకు చేరారు. వాల్గొండ శివారులోని గోదావరిలో ఇసుక తీసుకురావటానికి పలువురు లేబర్లు, డ్రైవర్ ట్రాక్టర్ తీసుకుని వెళ్లారు. ఇసుక నింపుతుండగా ఒక్కసారిగా గోదావరి నీటి ఉధృతి పెరిగింది, గోదావరి మధ్యలో ఉన్నవాళ్లు చాకచక్యంగా ఈత ఈదుతూ అతి కష్టంమీద ఒడ్డుకు చేరుకున్నారు. ఇసుక తీసుకురావడానికి వెళ్లిన ట్రాక్టర్ గోదావరిలో మునిగి పోయింది.

'పోలీస్ రిక్రూట్‌మెంట్‌ను వేగవంతం చేయండి.. డీజీపీని అభ్యర్థించిన సీఎం నితీశ్

పాట్నా, అక్టోబర్ 21: బీహార్ సీఎం నితీశ్ కుమార్ మరోసారి తనదైన శైలిలో వ్యవహరించారు. పోలీస్ రిక్రూమ్‌మెంట్‌ను వేగవంతం చేయాలంటూ చేతులు జోడించి డీజీపీని అభ్యర్థించారు. ఇది చూసి అక్కడున్న వారంతా షాక్ అయ్యారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. కొత్తగా నియమితులైన 1,239 మంది పోలీసు అధికారులకు అపాయింట్‌మెంట్ లెటర్లను సీఎం నితీశ్ కుమార్ సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడారు. పోలీస్ రిక్రూట్‌మెంట్‌ను వేగవంతం చేయాలని, పోలీస్ శాఖలో మహిళల సంఖ్యను 35 శాతానికి పెంచాలని హోం శాఖ కార్యదర్శి, డీజీపీని కోరారు. ఈ సందర్భంగా నితీశ్ కుమార్ చేతులు జోడించి డీజీపీ అలోక్ రాజ్ వైపు తిరిగి మాట్లాడారు. 'రిక్రూట్‌మెంట్‌ను మీరు త్వరగా పూర్తిచేస్తారా?' అని అడిగారు. బీహార్‌లో శాంతిభద్రతల పరిస్థితిపై ప్రతిపక్షాలు ఆరోపిస్తున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

కాగా, ఆ రాష్ట్ర డీజీపీ అలోక్ రాజ్‌తోపాటు ఆ వేదికపై ఉన్న వారు ఇది చూసి షాక్ అయ్యారు. డీజీపీ వెంటనే కుర్చీ నుంచి పైకి లేచి సీఎం నితీశ్ కుమార్‌కు సెల్యూట్ చేశారు. ఆ తర్వాత మైక్ వద్దకు వెళ్లి ఆయన మాట్లాడారు. 'గౌరవనీయులైన ముఖ్యమంత్రి ఆదేశాలను అమలు చేయడానికి బీహార్ పోలీసులు కట్టుబడి ఉన్నారు. మేం త్వరగా రిక్రూట్‌మెంట్ నిర్వహించి పటిష్టమైన శిక్షణ ఇస్తాం' అని అన్నారు. దీంతో 'ధన్యవాదాలు' అని సీఎం నితీశ్ కుమార్ బదులిచ్చారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

జీవో 29, 46 తప్పని హైకోర్టులో రుజువు చేయిస్తాం : కేటీఆర్

హైదరాబాద్, అక్టోబర్ 21: గ్రూప్-1 నియామకాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులకు జరుగుతున్న అన్యాయంపై బీఆర్ఎస్ పార్టీ చివరి వరకు పోరాడుతామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు. జీవో 29, జీవో 46 తప్పని హైకోర్టులో రుజువు చేయిస్తామని, సమర్థవంతమైన న్యాయవాదితో వాదనలు వినిపిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.

గ్రూప్-1 అభ్యర్థుల తరపున తమ పార్టీ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, దాసోజు శ్రవణ్.. పది మంది గ్రూప్-1 అభ్యర్థులతో కలిసి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తమ పిటిషన్ తరపున కపిల్ సిబల్ బలమైన వాదనలు వినిపించారు. పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించలేదు. ఇవాళ పరీక్ష ఉంది కాబట్టి.. ఈ సమయంలో ఆపడం కరెక్ట్ కాదు. గ్రూప్-1 అభ్యర్థులు దాఖలు చేసిన రిట్ పిటిషన్ మీద హైకోర్టు నిర్ణయం తీసుకునే వరకు ఫలితాలను ప్రకటించొద్దని ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. త్వరగా విచారణ జరిపి న్యాయం చేయాలని కూడా సుప్రీంకోర్టు చెప్పిందని కేటీఆర్ తెలిపారు.

జీవో 29పై తాము జూన్, జులై నుంచి మొత్తుకుంటున్నాం..

కేసీఆర్ నాయకత్వంలో జీవో 55 తీసుకొచ్చాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులకు న్యాయం జరగాలని జీవో 55 తెచ్చాం. ఓపెన్ కోటాలో కూడా రిజర్వ్‌డ్ వారికి అవకాశం కల్పించే విధంగా జీవో 55 తీసుకొచ్చాం. జీవో 29పై తాము జూన్, జులై నుంచి మొత్తుకుంటున్నాం. శాసనసభలో హరీశ్‌రావు మాట్లాడారు. ప్రెస్‌మీట్ పెట్టి ఆర్ఎస్పీ, దాసోజు శ్రవణ్ పలుమార్లు హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూర్ఖపు వైఖరి వల్ల గందరగోళాల మధ్య పరీక్ష నిర్వహించారని కేటీఆర్ ధ్వజమెత్తారు.

జీవో 29 రాజ్యాంగ విరుద్ధం..

563 పోస్టులకు 30 వేల మంది పోటీ పడుతున్నారు. వారం రోజుల పాటు పరీక్షలు రాయాలి. మనసులో ఎంతో ప్రశాంతత ఉండాలి. కానీ ఈ ప్రభుత్వం వారిని హింసించింది. కోర్టులో కేసు ఉంది.. తెగేదాకా ఆగండి అంటే కూడా కనికరించలేదు. జీవో 29 రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. కానీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. తెలుగు అకాడమీ పుస్తకాలు ప్రామాణికం కాదంటే మేం ఎక్కడ చావాలి అని అడిగారు. పరీక్షలు ఎలా రాయాలని అడిగారు. కొంచెం వాయిదా వేయండని అడిగారు. ధర్నాలు, దరఖాస్తులు పెట్టుకున్నారు. కానీ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోంది. బలహీన వర్గాలను అణిచివేస్తోంది. జీవో 55కి తూట్లు పొడిచింది. తెలంగాణేతర పిల్లలకు ప్రయోజనం చేకూర్చేలా వ్యవహరిస్తోంది. హైకోర్టులో కూడా గ్రూప్-1 అభ్యర్థుల తరపున కొట్లాడుతాం. టాప్ లాయర్‌ను తీసుకొస్తామని కేటీఆర్ తెలిపారు.

తమ వంతు పోరాడుతాం..

కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిందే నిరుద్యోగులు. ఇప్పుడేమో వారిని జీవో 29 తీసుకొచ్చి మోసం చేస్తున్నారు. జీవో 46కు సంబంధించిన పిల్లల కోసం కూడా సుప్రీంకోర్టులో కొట్లాడుతాం. గ్రూప్-4లో బ్యాక్ లాగ్ పోస్టులు కానివ్వొద్దని కోరుతున్నారు. ప్రభుత్వానికి ఇంత బేషజం ఉండొద్దు. హైకోర్టులో సమర్థవంతమైన న్యాయవాదులను నియమించి తమ వంతు పోరాడుతాం. ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తప్పని హైకోర్టులో రుజువు చేస్తామన్న విశ్వాసం మాకుందని కేటీఆర్ పేర్కొన్నారు.



ఆ ఒక్క నిర్ణయం ప్రజల ఆర్థిక స్థితిని ఇబ్బందుల్లో పడేస్తుంది..

విద్యుత్ బిల్లుల పెంపు ఆలోచనపై కేటీఆర్ సీరియస్

హైదరాబాద్, అక్టోబర్ 21: ప్రజలపై భారీగా విద్యుత్ బిల్లుల పేరుతో భారం మోపనున్నట్లు తమకు సమాచారం అందిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. విద్యుత్ ఛార్జీలు పెంచాలంటూ 9 ప్రతిపాదనలు ఏవైతే డిస్కంలు చేశాయో వాటిని విరమించుకోవాలని ఎలక్ట్రిసిటీ రెగ్యులేషన్ కమిటీ ఛైర్మన్ గారిని కలిసి కోరామని తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. ఇళ్లలో వాడుకునే కరెంట్‌కు సంబంధించి నెలకు రూ. 300 యూనిట్లు దాటితే ఫిక్స్‌డ్ ఛార్జీలను10 రూపాయల నుంచి ఏకంగా రూ. 50 పెంచాలని ప్రతిపాదన చేశారని అన్నారు. ఇది అతి ప్రమాదకరమైన ప్రతిపాదన అని.. ఈ ఒక్క నిర్ణయం మొత్తం ప్రజల ఆర్థిక పరిస్థితిని ఇబ్బందుల్లోకి నెడుతుందని వ్యాఖ్యానించారు. సామాన్యుల గృహాలకు సంబంధించి బలంగా, భారీగా విద్యుత్ బిల్లుల భారం పడుతుందని అన్నారు.

పరిశ్రమలన్నింటినీ ఒకే కేటగిరీ అనే ప్రతిపాదన చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. ఇది చాలా అసంబద్ధమైన, సిల్లీ ఆలోచన. పరిశ్రమలకు తీవ్ర అన్యాయం చేసే నిర్ణయమని పేర్కొన్నారు. దేశంలో ఎప్పుడూ లేని విధంగా ఇలాంటి పిచ్చి ఆలోచన చేస్తున్నారని మండిపడ్డారు. పరిశ్రమలన్నింటికీ ఒకే టారిఫ్ చేసే విధంగా చేయడమంటే అది రాష్ట్ర ప్రగతికి గొడ్డలి పెట్టుగా మారుతుందని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో పారిశ్రామిక రంగం మందగమనంలో ఉందని తెలిపారు. ఫాక్స్ కాన్ సంస్థ కూడా తమ విస్తరణకు సంబంధించి ఏమీ చెప్పటం లేదన్నారు. మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్రా అంటున్నారు.. కానీ మన తెలంగాణ పేరు చెప్పటం లేదని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కేన్స్ సహా కొన్ని పరిశ్రమలు వేరే రాష్ట్రాలకు తరలిపోయాయని తెలిపారు. ప్రభుత్వ అసంబద్ధమైన నిర్ణయాల కారణంగానే ఇలాంటి పరిస్థితి వచ్చిందని విమర్శించారు.

వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయంపై కూడా ఈ ప్రభుత్వం ఏమీ మాట్లాడటం లేదని కేటీఆర్ అన్నారు. విద్యుత్ సరఫరా విషయంలో ఇప్పటికే ప్రజలు విసిగిపోయి ఉన్నారని అన్నారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు కూడా డిస్కమ్‌లు చార్జీలు ప్రతిపాదించాయని తెలిపారు. ట్రూ అప్ ఛార్జీలు 12 వందల కోట్లు కావాలంటే అప్పుడు కేసీఆర్.. తామే భరిస్తామని చెప్పి ప్రజల మీద ఆ భారం పడనీయలేదని అన్నారు. విద్యుత్‌ను తాము కేవలం వ్యాపార వస్తువుగా చూడలేదని.. అది సామాన్యుడి జీవితంలో దైనందిక అవసరమని భావించామని తెలిపారు. అందుకే రాష్ట్రంలోని రైతులకు ఉచిత విద్యుత్ అందించామని.. 24 గంటల కరెంటు ఇచ్చామని పేర్కొన్నారు. నాయి బ్రహ్మణులు, రజకులకు ఫ్రీ కరెంట్, దళితులకు ఉచిత కరెంట్ ఇచ్చే ప్రయత్నం చేశామన్నారు.రాష్ట్రం ఏర్పడిన నాడు 7 వేల మెగావాట్ల సామర్థ్యం ఉంటే దాన్ని 24 వేల మెగావాట్లకు తీసుకెళ్లామని తెలిపారు. విద్యుత్ ఛార్జీలను పెంచితే అది రాష్ట్ర ప్రగతికి గొడ్డలి పెట్టుగా మారుతుందని అన్నారు. విద్యుత్ ఛార్జీల పెంపు అనేది రాష్ట్ర అభివృద్ధి అంశంతో ముడిపడి ఉన్నదని అన్నారు. సిరిసిల్లలో పవర్ లూమ్ పరిశ్రమ, కాటేదాన్‌లో పరిశ్రమలకు 50 శాతం సబ్సిడీ ఇచ్చామని.. ఈ ప్రతిపాదనలతో వారికి సబ్సిడీ లేకుండా పోతుందని తెలిపారు. అడ్డగోలుగా ఛార్జీలు పెంచుతామంటే అంగీకరించవద్దని ఈఆర్సీ ఛైర్మన్ ను కోరామని పేర్కొన్నారు. ఈ నెల 23న పబ్లిక్ హియరింగ్ లో పాల్గొనాలని ఈఆర్సీ ఛైర్మన్ కోరారని చెప్పారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు రెండు రోజుల ముందే ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆనాలోచిత నిర్ణయాలకు వ్యతిరేకంగా ఈ 23న హియరింగ్స్ లో మా వాదనలు వినిపిస్తామని చెప్పారు.

కారు - బైక్ ఢీ : ఇద్దరి దుర్మరణం ..

మహబూబాబాద్, అక్టోబర్ 21: జిల్లాలో నేడు జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం చెందారు. మహబూబాబాద్ మండలం జామాండ్లపల్లి శివారు ఫారెస్ట్ అర్బన్ పార్క్ వద్ద కారు , బైక్ ఢీకొంది. ఈ ఘటనలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

బాచుపల్లి నారాయణ కాలేజీలో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

హైదరాబాద్, అక్టోబర్ 21: హైదరాబాద్ బాచుపల్లిలోని నారాయణ కాలేజీలో ఇంటర్ విద్యార్థిని (ఎనిబివతీ రాబిబీటవనిబి) ఆత్మహత్య చేసుకున్న ఘటన తీవ్ర కలకలం సృష్టించింది. సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం నాగిరెడ్డిపల్లికి చెందిన దంపతులకు ముగ్గురు కుమార్తెలు. రెండో కుమార్తె అనూష (16) బాచుపల్లి చౌరస్తాలోని నారాయణ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నది. కొద్ది రోజులుగా ఇంట్లో ఉంటున్న ఆమెను తల్లిదండ్రులు ఆదివారం సాయంత్రం కారులో తీసుకొచ్చి హాస్టల్ వద్ద దించి వచ్చిన కారులోనే తిరుగు పయణమయ్యారు.

అయితే వారు సగం దూరం కూడా వెళ్లకుండానే హాస్టల్ నుంచి ఫోన్ వచ్చింది. అనూష స్పృహ కోల్పోయిందని నిర్వాహకులు చెప్పారు. దీంతో హుటాహుటిన వారు తిరుగు పయణమయ్యారు. అక్కడి వెళ్లే సరికి అనూష ఉరి వేసుకుని చనిపోయిందని చెప్పారు. అయితే వారు రాకముందే మృతదేహాన్ని గాంధీ దవాఖానకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా, అనూష మృతిపై ఆమె పేరెంట్స్ పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

బీజేపీకి దత్తపుత్రుడు జగన్.. మరోసారి అన్నపై రెచ్చిపోయిన వైఎస్ షర్మిల

హైదరాబాద్, అక్టోబర్ 21:ఏపీ మాజీ సీఎం, తన సోదరుడు వైఎస్ జగన్‌పై మరోసారి కాంగ్రెస్ ఏపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెచ్చిపోయారు. వైఎస్ఆర్ తన జీవితం మొత్తం మత పిచ్చి బీజేపీని వ్యతిరేకిస్తే.. అదే బీజేపీకి జగన్ దత్తపుత్రుడు అయ్యారని విమర్శించారు. బీజేపీతో చెట్టాపట్టాలు వేసుకుని తిరిగిన మోదీ వారసుడు అని మండిపడ్డారు. అలాంటి వాళ్లకు వైఎస్ఆర్ ఆశయాలు గుర్తుకు ఉంటాయని అనుకోవడం పొరపాటే అని అన్నారు.

వైఎస్ఆర్ మానస పుత్రిక ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకమని వైఎస్ షర్మిల అన్నారు. మహానేత హయాంలో, కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన ఒక ప్రతిష్ఠాత్మక పథకమని తెలిపారు. పేద బిడ్డల జీవితాల్లో వెలుగులు నింపి, ఎంతో మంది ఇంజనీర్లను, డాక్టర్లను తయారు చేసిన గొప్ప పథకమని కొనియాడారు..నాడు ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని జూఖీ అద్భుతంగా అమలు చేస్తే.. సొంత కొడుకై ఉండి జగన్ మోహన్ రెడ్డి తన హయాంలో పథకాన్ని నీరు గార్చారని మండిపడ్డారు.. విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజులు రూ.3500 కోట్లు పెండింగ్ పెట్టడం నిజంగా సిగ్గుచేటు అని విమర్శించారు. బకాయిలు చెల్లించకుండా వారి జీవితాలతో చెలగాటం ఆడారని.. తల్లిదండ్రులను మనోవేదనకు గురి చేశారని.. దోచుకొని దాచుకోవడం మీద ఉన్న శ్రద్ధ, విద్యార్థుల సంక్షేమం మీద పెట్టలేదని మండిపడ్డారు.

జూఖీ తన జీవితం మొత్తం మత పిచ్చి బీజేపీనీ వ్యతిరేకిస్తే..అదే బీజేపీకి జగన్ దత్తపుత్రుడు అయ్యారని వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు. బీజేపీతో చెట్టా పట్టాలు వేసుకొని తిరిగిన మోదీ వారసుడు జగన్ అని విమర్శించారు. అలాంటి వాళ్లకు జూఖీ ఆశయాలు గుర్తుకు ఉంటాయని అనుకోవడం,ఆశయాలకు వారసులు అవుతారనడం పొరపాటే అని వ్యాఖ్యానించారు. నాడు జఅఖ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని నీరుగార్చి నిర్వీర్యం చేయాలని చూస్తే.. నేడు కూటమి ప్రభుత్వంనిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. వైసీపీ చేసింది మహా పాపమైతే.. కూటమి సర్కారు విద్యార్థులకు పెడుతున్నది శాపమని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో బకాయిలు ఎవరు పెట్టినా అవి విడుదల చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని ఏపీ సీఎం చంద్రబాబుకు తెలిపారు. పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేసి, పథకానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు.

అయ్యప్ప స్వాముల మహాపాదయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే తలసాని

హైదరాబాద్, అక్టోబర్ 21:తఅయ్యప్ప స్వాముల మహాపాదయాత్రను మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ప్రారంభించారు. శబరిమల వరకు సాగే పాదయాత్రను సికింద్రాబాద్‌లోని స్టేషన్ రోడ్‌లో గల గణేష్ దేవాలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. జంటనగరాలకు చెందిన 120 మంది అయ్యప్ప స్వాములతో కూడిన బృందం1,230 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహిస్తున్నది. నవంబర్ 27 వ తేదీన అయ్యప్పలు శబరిమలకు చేరుకోనున్నారు.

దసరా దీపావళి కానుకగా చీరలు పంపిణీ చేస్తాం: ఎమ్మెల్యే జారె



భద్రాద్రికొత్తగూడెం, అక్టోబర్ 21 (నేటినిజం ప్రతినిధి) : తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా దసరా దీపావళి కానుకగా మహిళలకు అందిస్తున్న చీరల పంపిణీ కార్యక్రమాన్ని గండుగులపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యేజారె ఆదినారాయణ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ...తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన రాష్ట్రంలో ఉన్న చేనేత కార్మికులకు అండగా నిలబడాలనే ఉద్దేశంతో వారి చేతులతో నేచిన చీరలను రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేయాలని తద్వారా స్థానిక చేనేత కార్మికులు ఆర్థికంగా బలోపేతం అవ్వడానికి వారికి అండగా నిలబడటానికి ప్రభుత్వం కృషి చేస్తుందని స్థానికంగా చీరల తయారీకి కొద్దిపాటి ఆలస్యం అయినందున దసరాకు అందించలేకపోయామని త్వరలో రాబోయే దీపావళి సందర్భంగా దసరా దీపావళి కానుకగా ఈ చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామపంచాయతీ అధికారులు, స్థానిక మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

జీప్ మెరిడియన్ ఫేస్ లిఫ్ట్ ఆవిష్కరణ.. రూ.24.99 లక్షల నుంచి ప్రారంభం..

హైదరాబాద్, అక్టోబర్ 21:ప్రముఖ కార్ల తయారీ సంస్థ జీప్ ఇండియా తన ఎస్‌యూవీ కారు 2025 జీప్ మెరిడియన్ ను సోమవారం భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. ఐదు లేదా ఏడు సీట్లతో సీట్లతో వస్తున్న మెరిడియన్ ఫేస్ లిఫ్ట్ కారులో అదనపు ఫీచర్లు జత చేశారు. ఆసక్తి గల కస్టమర్లు ఆన్ లైన్ లో గానీ, సమీప డీలర్ల వద్ద గానీ ప్రీ బుకింగ్స్ నమోదు చేసుకోవచ్చు. ఈ నెలఖారులో కార్ల డెలివరీ ప్రారంభం కానున్నది. జీప్ మెరిడియన్ 2025 కారు లాంగిట్యూడ్, లాంగిట్యూడ్ ప్లస్, లిమిలెడ్ (ఓ), ఓవర్ లాండ్ వేరియంట్లలో లభిస్తుంది. దీని ధర రూ.24.99 లక్షల నుంచి రూ.36.99 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకూ పలుకుతుంది. గత మోడల్ కారుతో పోలిస్తే బేస్ వేరియంట్ ధర రూ.6.24 లక్షలు తగ్గుతుందని చెబుతున్నారు. ఇక ఎంట్రీ లెవల్ లాంగిట్యూడ్ ట్రిమ్ మెరిడియన్ కారు మాత్రం ఐదు సీటర్ల ఆప్షన్ తో వస్తుండగా, మిగతా వేరియంట్లు 5-సీటర్, 7-సీటర్ ఆప్షన్లతో అందుబాటులో ఉంటాయి.

జీప్ మెరిడియన్ 2025 మోడల్ కారు ఫ్రంట్ గ్రిల్లె రీడిజైన్, క్రోమ్ స్టడ్స్ మీద గల సెవెన్ స్లాట్ గ్రిల్లెతో హానీ కాంబ్ మెష్, 18-అంగుళాల అల్లాయ్ వీల్స్, స్లీక్ ఎల్ఈడీ హెడ్ ల్యాంప్స్, రాపరౌండ్ ఎల్ఈడీ టెయిల్ లైట్స్, షార్క్ ఫిన్ ఎంటీనా, స్కిడ్ ప్లేట్లు తదితర ఫీచర్లు ఉంటాయి.

జమ్ముకశ్మీర్ ఎప్పటికీ పాకిస్థాన్‌లో భాగం కాదు..

ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన ఫరూక్ అబ్దుల్లా

న్యూఢిల్లీ, అక్టోబర్ 21:జమ్ముకశ్మీర్ లోని గందర్‌బల్ జిల్లాలో ఆదివారం జరిగిన ఉగ్రదాడిని నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా తీవ్రంగా ఖండించారు. పాక్ ఉగ్రవాదాన్ని భారత్‌లోకి ఎగదోయడాన్ని ఆపేయాలని హెచ్చరించారు. ఢిల్లీతో సత్సంబంధాలు కావాలంటే ఉగ్రవాద చర్యలకు పాక్ స్వస్తి పలకాలని హితవు పలికారు.సోమవారం శ్రీనగర్‌లో విలేకరులతో ఆయన మాట్లాడారు. 'భారత్‌తో సత్సంబంధాలు కావాలంటే.. ఉగ్రవాదానికి ముగింపు పలకాలని నేను పాకిస్థాన్ నాయకత్వానికి చెప్పాలనుకుంటున్నాను. జమ్ముకశ్మీర్ ఎప్పటికీ పాకిస్థాన్‌లో భాగం కాదు. కశ్మీర్ ప్రజలుగా మేం గౌరవంగా బతికి.. విజయం సాధిస్తాం. 75 ఏళ్లుగా ఉగ్రవాదం లేని పాకిస్థాన్‌ను సృష్టించలేకపోతే.. ఇప్పుడు అది ఎలా సాధ్యం అవుతుంది? ఉగ్రవాదాన్ని అంతం చేసే సమయం వచ్చింది.లేకపోతే ఫలితాలు చాలా తీవ్రంగా ఉంటాయి. ఇలా అమాయక ప్రజలను చంపితే చర్చలు జరుగుతాయా.. ఈ దాడి చాలా దురదృష్టకరం. వలస వచ్చిన పేద కార్మికులు, ఒక వైద్యుడు తమ ప్రాణాలను కోల్పోయారు. దీని వల్ల ఉగ్రవాదులకు ఏం లాభం చేకూరుతుంది..? వారు కశ్మీర్‌ను పాకిస్థాన్‌లా మార్చాలని భావిస్తున్నారా.. కానీ, మేము ఉగ్రవాదాన్నే అంతం చేయడానికి ప్రయత్నిస్తున్నాం. తద్వారా మేము కష్టాల నుండి ముందుకు సాగొచ్చు' అని ఫరూక్ అబ్దుల్లా అన్నారు.కాగా, జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదులు రెచ్చిపోయారు. వలస కార్మికులే లక్ష్యంగా మళ్లీ కాల్పులకు తెగబడ్డారు. ఆదివారం సాయంత్రం గందేర్‌బల్ జిల్లా గగన్‌గిర్ వద్ద నిర్మాణరంగ కార్మికులపై ఉగ్రవాదులు కాల్పులకు పాల్పడ్డారు. ఈ ఘటనలో ఒక వైద్యుడు, మరో ఆరుగురు వలస కార్మికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పలువురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. రెండు రోజుల క్రితం కూడా సోఫియాన్ జిల్లాలో ఓ బీహారీ కార్మికుడ్ని ఉగ్రవాదులు కాల్చిచంపారు. తాజా ఘటనను సీఎం ఒమర్ అబ్దుల్లా తీవ్రంగా ఖండించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నిరాయుధులైన అమాయక పౌరుల్ని హత్య చేయటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎంపీవద్దిరాజు అనుచరుడు రాజాకుపరామర్శ

ఖమ్మం, అక్టోబర్ 21: (నేటినిజం ప్రతినిధి): ఇటీవల తండ్రిని కోల్పోయిన తన ముఖ్య అనుచరుడు, ఖమ్మంకు చెందిన యువ నాయకుడు రాపర్తి రాజాను రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పరామర్శించారు.రాజా తండ్రి ప్రసాదరావు అనారోగ్యానికి గురై సికింద్రాబాద్ యశోదా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇటీవల తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే. ఎంపీ రవిచంద్ర సోమవారం సాయంత్రం ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెం లోని నివాసానికి వెళ్లి ప్రసాదరావు చిత్రపటానికి పూలమాల వేసి, పూలుజల్లి ఘనంగా నివాళులర్పించారు. ప్రసాదరావు కుమారుడు రాజా, ఆయన కుటుంబ సభ్యులను ఎంపీ వద్దిరాజు పరామర్శించి, మనోధైర్యాన్నిచ్చారు, ప్రసాదరావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

చల్లపల్లి రాధమ్మకు ఎంపీ రవిచంద్ర నివాళి

ఖమ్మం, అక్టోబర్ 21: (నేటినిజం ప్రతినిధి): ప్రముఖ కిసాన్ ఆటో మొబైల్స్ యజమాని చల్లపల్లి శ్రీనివాస్ మాతృమూర్తి చల్లపల్లి రాధమ్మ ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర రాధమ్మ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి, సానుభూతి తెలిపారు. ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో రాధమ్మ కుమారులతో పాటు.. స్థానిక నాయకులు మాజీ ఎంపిటీసి బానోత్ కృష్ణ, బానోత్ వీరన్న, రమేష్, ఏపూరి తరుణ్, తదితరులున్నారు.

ఐ ఏం సి 2024 ఆసియాలో డిజిటల్ టెక్నాలజీ ఫోరమ్‌కు హాజరైన 1.75 లక్షల మంది

హైదరాబాద్, అక్టోబర్ 21:8వ ఎడిషన్ ఆఫ్ ఇండియా మొబైల్ కాంగ్రెస్ 2024, ఆసియాలోనే అతిపెద్ద టెలికాం, మీడియా టెక్నాలజీ ఫోరమ్, టెలికమ్యూనికేషన్స్ విభాగం సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా నిర్వహించింది. , 4-రోజుల ఫోరమ్‌కు హాజరైన 1.75 లక్షల మంది పాల్గొనేవారితో ఇప్పటివరకు అతిపెద్ద భాగస్వామ్యాన్ని సాధించడం ద్వారా ముగించారు. నైతిక ఏ ఐ డేటా గోప్యతలో గ్లోబల్ స్టాండర్డ్స్ కోసం పిలుపునిచ్చిన గౌరవనీయమైన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు మరియు తన ప్రారంభ ప్రసంగంలో ప్రపంచానికి 6జి సాంకేతికతను అభివృద్ధి చేయడానికి భారతదేశం యొక్క అద్భుతమైన అవకాశాన్ని హైలైట్ చేశారు. ఐ ఏం సి, ఆసియాలో అతిపెద్ద డిజిటల్ టెక్నాలజీ ఫోరమ్, పరిశ్రమ, ప్రభుత్వం, విద్యావేత్తలు, స్టార్టప్‌లు, ఇతర కీలక వాటాదారుల కోసం వినూత్న పరిష్కారాలు, సేవలు అత్యాధునిక వినియోగ కేసులను ప్రదర్శించడానికి ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధ వేదికగా మారింది. సాంకేతికత, టెలికాం పర్యావరణ వ్యవస్థ. ఇండియా మొబైల్ కాంగ్రెస్ 2024లో 13 మంత్రిత్వ శాఖలు, 29 విద్యాసంస్థలతో పాటు 920 స్టార్టప్‌ల 123 దేశాల నుండి ప్రాతినిధ్యంతో సహా 310 మంది భాగస్వాములు ఎగ్జిబిటర్లు పాల్గొన్నారు. ఈవెంట్ 750 ఎ-ఆధారిత వినియోగ కేసులతో సహా 900 కంటే ఎక్కువ సాంకేతిక వినియోగ సందర్భ దృశ్యాలను కూడా ప్రదర్శించింది మరియు 820 కంటే ఎక్కువ ప్రపంచ భారతీయ స్పీకర్లు పాల్గొన్న 186 కంటే ఎక్కువ సెషన్‌లను నిర్వహించింది.ఐ ఏం సి 2024 యొక్క నాలుగు రోజులలో, ఫోరమ్ ఈశాన్య ప్రాంత కమ్యూనికేషన్లు అభివృద్ధి మంత్రి జ్యోతిరాదిత్య ఎం సింధియా వంటి ముఖ్య ప్రముఖులను స్వాగతించింది; పీయూష్ గోయల్, వాణిజ్యం పరిశ్రమల మంత్రి; డా. చంద్ర శేఖర్ పెమ్మసాని, రూరల్ డెవలప్‌మెంట్ అండ్ కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి; డా. ఎల్. మురుగన్, సమాచార ప్రసారాల శాఖ మంత్రి; డాక్టర్ నీరజ్ మిట్టల్, టెలికమ్యూనికేషన్స్ విభాగం కార్యదర్శి; శ్రీ అనిల్ కుమార్ లహోటి, చైర్మన్, ట్రై ; ఎం ఎస్ . డోరిన్ బోగ్డాన్-మార్టిన్, ఐ టి యు సెక్రటరీ జనరల్; ఆకాష్ అంబానీ, రిలయన్స్ జియోఇన్ఫో కం లిమిటెడ్ చైర్మన్; సునీల్ భారతి మిట్టల్, భారతీ ఎయిర్‌టెల్ వ్యవస్థాపకుడు ఛైర్మన్; కుమార్ మంగళం బిర్లా, ఆదిత్య బిర్లా గ్రూప్ చైర్మన్ తది తర ప్రముఖ కంపనీలు పాల్గొన్నాయి. ఇండియా మొబైల్ కాంగ్రెస్, 2024 విజయంపై మాట్లాడుతూ, ఇండియా మొబైల్ కాంగ్రెస్ యొక్క సి ఈ ఓ . రామకృష్ణ పి. మాట్లాడుతూ, "ఐ ఎం సి 2024 అనేక విఘాతం కలిగించే ఆవిష్కరణలు మరియు ఆకర్షణీయమైన ఆలోచనలతో 'ఫ్యూచర్ ఈజ్ నౌ'పై దృష్టి సారించడం కంటే ఎక్కువ. భవిష్యత్ సాంకేతికతల హోస్ట్‌పై చర్చలు.

నాగిరెడ్డి పెద్దకర్మకు హాజరైన కాంగ్రెస్ నేతలు

ఖమ్మం, అక్టోబర్ 21: (నేటినిజం ప్రతినిధి): తల్లాడ మండలం రామానుజరం గ్రామ మాజీ సర్పంచ్ శీలం కోటిరెడ్డి తండ్రి నాగిరెడ్డి పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మా రోశయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రాయల పుల్లయ్య, కొనకంచి మోసే, తదితరులు పాల్గొన్నారు.

తొలి రోజు బౌలర్లదే హవా !

దక్షిణాఫ్రికా, అక్టోబర్ 21: బంగ్లాదేశ్ మధ్య జరుగుతున్న రెండు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో భాగంగా నేడు జరిగిన తొలి టెస్ట్ లో బౌలర్ల ఆధిపత్యం కనిపించింది. బంగ్లాదేశ్ మిర్పూర్ వేదికగా జరుగుతున్న తొలి మ్యాచ్‌లో బంగ్లాదేశ్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే నజ్ముల్ హుస్సేన్ సేన.. కేవలం 40.1 ఓవర్లలో 106 పరుగులకే కుప్పకూలింది.

ఓపెనర్ మహ్మద్ హసన్ జాయ్ (30) హై స్కోరర్ గా నిలిచాడు. మిగిలినవారు కనీసం 20 పరుగులు కూడా చేయలేక పెవిలియన్‌కు క్యూ కట్టారు. మరోవైపు దక్షిణాఫ్రికా బౌలర్లలో కగిసో రబడ, వియాన్ ముల్డర్, కేశవ్ మహారాజ్ మూడేవి వికెట్లతో చెలరేగారు.

ఆ తర్వాత తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన సఫారీలు? తొలిరోజు ఆట ముగిసే సమయానికి బంగ్లాపై 6 వికెట్లు కోల్పోయి 34 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. టోనీ డి జోర్జి (30) పరుగులతో హై స్కోరర్ గా నిలవగా.. ర్యాన్ రికెల్టన్ (27), ట్రిస్టన్ స్టబ్స్ (23) పరువాలేదనిపించారు. ప్రస్తుతం క్రీజ్ లో కైల్ వెర్రెయిన్ (18), వియాన్ ముల్డర్ (17) ఉన్నారు. కాగా,

బంగ్లా బౌలర్లలో హసన్ మహమూద్ ఒక్క వికెట్ దక్కించుకోగా? తైజుల్ ఇస్లాం 5 వికెట్లతో విజృంభించాడు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: B. Devadas.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.